డిప్యూటి ఎంపీడీవోగా శ్రీనివాసరావు నియామకం

విశాలాంధ్ర-కొయ్యూరు : మండల డిప్యూటీ ఎంపీడీవో గా నూతనంగా టి. శ్రీనివాసరావు నియమితులైయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన ఇక్కడ ఎంపీడీవో కార్యాలయంలో జయాన్ అయ్యారు. నర్సీపట్నం పంచాయితీ రాజ్ శాఖ లో ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్రీనివాసరావు కు ప్రమోషన్ కల్పిస్తూ కొయ్యూరు డిప్యూటీ ఎంపీడీవో గా ఆదేశించారు. దీంతో ఆయన తన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రస్తుత ఎంపీడీవో జీవిడి ప్రసాద్, ఎంపీపీ రమేష్ బాబు ఆదేశాలను అనుసరిస్తూ వారి ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్నీ పంచాయితీల్లో ప్రజలు పనులపై పారదర్శకత తో పనులను సకాలంలో పూర్తి చేయుటకు కృషి చేస్తానన్నారు. అన్నీ ప్రభుత్వ శాఖల విభాగాల అధికార్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. విధులకు హాజరైన తొలి రోజు మండల కేంద్రంలో ఉన్న సచివాలయాన్ని సందర్శించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఇక్కడ సిబ్బందికి ఆదేశించారు.

తెదేపాలో చేరిన జిల్లా వైకాపా నాయకుడు గంగులు

విశాలాంధ్ర-అనంతగిరి : అరకులోయ నియోజకవర్గ పరిధిలో అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైయస్సార్ పార్టీ నాయకులు. బుధవారం మండలంలో కొత్తూరు పంచాయతీ కేంద్రంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ దోన్నుదొర నిర్వహించారు. ఇందులో భాగంగా వైయస్సార్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ భీమవరపు గంగులు తమ అనుచరులతో సుమారు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగులూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బంపర్ మెజారిటీతో గెలిపించి పార్టీ సత్తా చాటారని అందుకు మేము కూడా తెలుగుదేశంలో చేరి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ దొన్న దొర మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కొత్తూరు పంచాయతీ నుంచి గంగులు తెలుగుదేశం సర్పంచిగా పోటీలో ఉంటారని ప్రతి ఒక్కరూ తెలుగుదేశ కుటుంబికులు బంపర్ మెజారిటీతో గెలిపించి బాధ్యత తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలో ఉన్నందున మన ప్రాంతంలో కూడా అదే పార్టీ తప్పక గెలిపించి అధినాయకుడికి బహుమతిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు భీమరాజు, మండల యూత్ అధ్యక్షుడు దొంబరి శ్యామ్, సందీప్, శంకర్రావు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తెల్ల రాయి క్వారీ వలన తమ బ్రతుకులు తెల్లారిపోతున్నాయి

- మైనింగ్ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు

- ఫిర్యాదుతో గ్రామానికి వచ్చిన మైనింగ్ అధికారుల ముందు గోడు వెళ్ళబుచ్చుకున్న తెరపల్లి గ్రామస్తులు

- తెరపల్లి క్వారీ పరిస్థితిపై మైనింగ్ అధికారులకు విన్నవించిన జనసేన అల్లూరి జిల్లా కార్యదర్శి సీతారాం

విశాలాంధ్ర-చింతపల్లి : తెరపల్లి తెల్లరాయి క్వారీ త్రవ్వకాల వలన గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మైనింగ్ శాఖ ఆ క్వారీ త్రవ్వకాల అనుమతులను ఉపసంహరించుకోవాలని తెరపల్లి గ్రామస్తులు మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును అందుకున్న మైనింగ్ శాఖ అధికారులు తెరపల్లి గ్రామంలో పరిస్థితులను తెలుసుకునేందుకు విచారణ బృందం గ్రామాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆ ప్రాంతానికి చెందిన జనసేన అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ఆధ్వర్యంలో మైనింగ్ అధికారులు క్వారీ త్రవ్వకాలు, దాని వలన గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా జనసేన అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం గ్రామంలో నెలకొన్న సంఘటనలను మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మైనింగ్ వలన గ్రామంలో ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేకమంది అంగవైకల్యంతో బాధపడుతున్నారని, ఇప్పటికే చాలామంది అనారోగ్యాల పాలై మృత్యువాత పడినట్లు మైనింగ్ అధికారులకు ఆయన వివరించారు. ఈ సంఘటనల నేపథ్యంలో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని, మైనింగ్ అధికారులు గ్రామంలో పరిస్థితిని సమీక్షించి క్వారీ అనుమతులను రద్దుచేసి గ్రామస్తులకు ఆరోగ్య రక్షణ, ప్రాణ రక్షణ కల్పించాలని గ్రామస్తులు మైనింగ్ అధికారిని కోరారు.

5వ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసి పూజార్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

ఎస్టి కమిటీ చైర్మన్‌కు, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ వినతి : ఎవియస్‌పి

విశాలాంధ్ర-చింతూరు: ఆదివాసి పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని ఐదు షెడ్యూల్ ప్రాంతాలలోనే ఆదివాసి గ్రామాలకు ఐటీడీల, గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా ఆదివాసులు హిందువులు కాదు కాబట్టే వారి దేవాలయాలను అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ఇవ్వాలని అన్నారు. హిందువులు కాదు? ముస్లింలు కాదు? క్రైస్తవులు కాదు?కావున ప్రకృతిగా ఆరాధకులు గుర్తిస్తూ పైన పేర్కొన్న మతాలకు మత గురువులకు కల్పించే సంక్షేమ పథకాలను కల్పించడం ద్వారా ఆదివాసి గ్రామాలలో ఉన్న ఆదివాసి దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఎస్టి కమిటీ చైర్మన్‌కి కమిషనర్ గారికి వివరించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివాసి కల్లుగీత కార్మికులకు బీమా లిసదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతాలలోని అన్ని షెడ్యూల్ ప్రాంతాలలోనే కల్లుగీత కార్మికులకు కార్మికులకు సొసైటీలు ఏర్పాటుచేసి వారికి బీమా సదుపాయాన్ని కల్పించాలని తాటి చెట్టు ఇప్పచెట్టు చెట్ల వలన అడవిలో లభించే ఉత్పత్తుల ద్వారా ఆదివాసి యువతీ యువకులకు ఏజెన్సీ ప్రాంతాలలోనే ఉపాధి కల్పించే విధంగా ఐటీడీఏలో పనిచేస్తున్న సూచించారు. ప్రభుత్వ అధికారులు ప్రణాళికల రూపొందించా లని ప్రభుత్వానికి సూచించారు చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి యువతీ యువకులకు ఉద్యోగ భద్రత చట్టాన్ని కల్పించాలి:లి షెడ్యూల్ ప్రాంతాలలోని ఆదివాసి యువతీ యువకులకు విద్యాబుద్ధులు నేర్పించి బిఈడి, డీఈడీలు చేయించిన విద్యార్థులు ఉపాధి హామీ కూలీలుగా చేపల చెరువులో కూలీలగాను పశువులు కాపర్లు తిరుగుతున్నారని 1/70, పీసా చట్టం నెంబర్ త్రీ లో ఉన్నప్పుడు షెడ్యూల్ ప్రాంతాలలో గిరిజనేతులకు ఎలా ఉద్యోగాలు ఇస్తారని ఆ లేఖలో ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలవరం ప్రాజెక్టులో పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా ఆదివాసీ యువతి యువకులకు పూర్తి పరిహారము చెల్లించి భూములకు భూములు కల్పించిన తర్వాత మాత్రమే తరలించాలని, తాటి మామిడి చెట్లకు ఇతర చెట్లకు కూడా పరిహారం కల్పించాలని అన్నారు. ప్రాజెక్టులో నష్టపోతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగాలలో విద్యుత్ ప్రాజెక్టులలో కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోడే మురళి కారం రామన్నదొర వెలగడ నాగేశ్వరావు మడకం బుచ్చిరాజు కుంజా వెంకన్న దొర వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను వినియోగించుకోవాలి

జనసేన పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్

విశాలాంధ్ర-జీకే వీధి : రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం సచివాలయం- 2 పరిధిలో రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం యొక్క కార్యక్రమంలో భాగంగా రైతులకు కావలసిన విత్తనాలు, మొక్కలు, టార్పాలని, పవర్ టిల్లర్, వండర్స్, ఇతర వ్యవసాయ పనిముట్లను 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ సింహాచలం, సైంటిస్ట్ బైక్ రెడ్డి, జనసేన పంచాయతీ ప్రధాన కార్యదర్శి గవలంగి గణేష్, వెంకటేష్, తగ్గి రాంబాబు, లగే రామచంద్రుడు, పెసా ఉపాధ్యక్షులు సాగిన భీమేష్ పడాల్, కూటమి సభ్యులు సత్యనారాయణ కే సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకి అంబేద్కర్ చిత్రపటం అందజేత

విశాలాంధ్ర-పెదబయలు : మండలంలో గల కుంతుర్ల పంచాయితీ బర్రెమామిడి పాఠశాలను సందర్శించి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్ర పటాన్ని పాఠశాల సిబ్బందికి బుధవారం డాక్టర్ వైఎస్సార్ టీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తెడబా రికి సురేష్ కుమార్ అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాము ఖ్యత గురించి విద్యార్థులకు వివ రించారు.ఆమహా నియున్ని స్మరి స్తూ విద్యార్థులు ముందుకు సాగా లని ఆయన కోరారు. పిల్లలు భవి ష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖ రాలకు వెళ్లి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పాఠశాలకు అందజేసినందుకు స్థానిక ఉపాధ్యాయులు సురేష్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చెందా సామిలి, ఉపాధ్యాయులు అడికటియ మాధురి, గుట్టుని చిన్నఅబ్బాయి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి ఇన్వెర్టర్ వితరణ

విశాలాంధ్ర-చింతూరు : తహసీల్దార్ కార్యాలయానికి జెకె సిటీ చైర్మన్ మండల తెలుగుదేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ 40 వేల రూపాయల విలువైన ఇన్వర్టర్ ను తాసిల్దార్ కు అందజేశారు. కార్యాలయంలో వివిధ పనులపై వస్తున్న ప్రజలకు విద్యుత్ ఆటంకం లేకుండా త్వరితగతిన ప్రజలకు సేవలు అందించేందుకు గాను ఇన్వర్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యుత్ అంతరాయంతో ఆలస్యం అవుతున్న పనులు సత్వరం జరిగేలా తోడ్పాటు ఉంటుందని జమాల్ ఖాన్ ఇన్వర్టర్ వితరణ చేయడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయానికి అడిగిన వెంటనే ఇన్వర్టర్ సదుపాయాన్ని కలగజేసినందుకు తాసిల్దార్ సయ్యద్ హుస్సేన్ సిబ్బంది జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, సాల్మన్ జానీ విఆర్ఓ రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా జి.శ్రీను

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజవొమ్మంగి మండల శాఖ అధ్యక్ష ఎన్నికలు బుధవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద జరిగాయి. ఈ ఎన్నికలో ప్రధానకార్యదర్శిగా గోలగాని శ్రీను, కానెం శ్రీను, గౌరవ అధ్యక్షులుగా మఠం ఉదయ గంగ మనోహర్ కుమార్ (ఉదయ్), సహధ్యక్షులుగా జంపారాంబాబు, సహధ్యక్షురాలిగా కోడూరి లోవరాజు. కోశాధికారిగా తాడి లక్ష్మినరసింహమూర్తి, మహిళా కార్యదర్శిగా లక్ష్మి ప్రసన్న, ఎఫ్ డబుల్యూ ఎస్ కార్యదర్శిగా బూడి శ్రీనుబాబు, పత్రిక కార్యదర్శి లింగేటిొొండబాబు. కార్యదర్శులు, చెన్నమశెట్టి చిట్టి బాబు, నీలాద్రి రాజుబాబు, సాధనపల్లి అప్పలనరసయ్య,బొంకు దొరబాబు, కుంజం నాగమణి, కోపూరి రమేష్ బాబు, పులి రామకృష్ణ, అడిట్ కమిటీ కార్యదర్శి మఠం చంద్రశేఖర్ బాబుని సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

కుమార్తెను నమ్మించి మోసం చేశారంటూ తల్లిదండ్రులు ఫిర్యాదు

విశాలాంధ్ర-సీలేరు : తన కుమార్తెను నమ్మించి మోసగించాడని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు నిందితునిపై ఫోక్సో కేసును నమోదు చేసినట్లు సీలేరు ఎస్సై యాసిన్ ఒక ప్రకటనలో తెలిపారు. సీలేరుకు చెందిన యువతిని, ఇదే గ్రామానికి చెందిన మరో యువకుడు నమ్మించి మోసగించి అత్యాచారం చేశాడని యువతి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు యువకుడు పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాసిన్ ఆ ప్రకటనలో తెలిపారు.

యూత్ ప్రెసిడెంట్‌గా దుంబరి శ్యామ్

విశాలాంధ్ర-అనంతగిరి : తెలుగుదేశం పార్టీ యూత్ ప్రెసిడెంట్‌గా దుంబర శ్యాం కుమార్ ను నియమించినట్లుగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్నదొర బుధవారం ప్రకటించారు కొత్తూరు పంచాయతీలో బుధవారం పర్యటించిన ఆయనకు శ్యామ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు సమోచిత స్థానం ఉంటుందని ఆయన చెప్పారు యూత్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన శ్యామ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చిన అధిష్టానానికి ఇన్చార్జికు రుణపడి ఉంటానని సమర్థవంతంగా పార్టీ పాటి ష్టతకు రాబోయే ఎన్నికల్లో పార్టీని విజయం పతంలోకి నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-జిమాదుగుల : మండల కేంద్రంలో బుధవారం భవిత సెంటర్ లో రాజారెడ్డి, సరోజినీ సింహాచలం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అని ఎంఈఓ బాబురావు, మండల విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి 2 వెంకటరమణ స్థానిక ఎంపీపీ అప్పలరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా పిల్లలు అనేక రంగాలలో అభివృద్ధిని సాధించగలుగుతున్నారని ప్రత్యేక ఉపాధ్యాయుడు రాజారెడ్డి, సరోజినీ కృషితో పిల్లలందరికీ వారికి రావలసిన ప్రయోజనాలు అన్ని వారికి వచ్చేలా కృషి చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలందరికీ ఎంపీపీ గారు మండల విద్యాశాఖ అధికారి 1&2 చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎమ్ టీ లు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ : దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమ, అభిమానం, అనురాగం, శ్రద్ధ, ప్రోత్సాహం ఉంచాలని చెప్పారు. మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ. ఏదైనా సాధించేందుకు దివ్యాంగులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. వైకల్యం నుంచి విజయం వైపు పరుగులు తీస్తూ భారతదేశ ఘనతను నలుదిశాల చాటుతున్న దివ్యాంగులు ఎందరో ఉన్నారన్నారు. అలాంటివారు ఎందరికో స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనంతరం దివ్యాంగుల విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 సుందర్రావు, ఎంఈఓ 2 గెన్ను ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను అలవాటు చేసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : సీఐ

విశాలాంధ్ర-చింతపల్లి : మాదకద్రవ్యాలను అలవాటు చేసుకుని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. చింతపల్లి వారపు సంతలో బుధవారం ఈగల్ బృందం, స్థానిక సివిల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల అలవాటుతో యువత జీవితం నాశనం అవుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తన, అలవాట్లపై దృష్టి సారించాలన్నారు. విద్యను అభ్యసించడం ద్వారా యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చెడు అలవాట్ల వలన తమ భవిష్యత్తే గాక సమాజానికి చేటు కలుగుతుందన్నారు. నేటి యువతే రేపటి భవిత అనే నినాదంతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఆర్ ఐ తోపాటు, స్థానిక ఎస్సై రమణ అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత, అధిక సంఖ్యలో వారపు సంతకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

పింఛన్ల సొమ్ముతో పరారైన వేటర్నరీ అసిస్టెంట్‌పై గ్రామాల్లో విచారణ

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలం ఎం.మాకవరం సచివాలయం పరిధిలో చింతలపూడి గ్రామ పరిసర గ్రామాలకు పింఛన్ల పంపిణీ చేయాల్సిన నగదు ను పంపిణీ చేయకుండా వెటర్నరీరీ అసిస్టెంట్ రూ.2.88లక్షలతో పరారైన సంఘటనపై ఎంపీడీవో జీవిడి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావులు ఆయా సచివాలయ కార్యదర్శితో పాటు సిబ్బందిపై విచారణ చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఆయా గ్రామాల ప్రజలతో స్వయంగా లబ్ధిదారులతో అందరి సమక్షంలో విచారణ నిర్వహించారు. నెల నెల ఒకటో తేదీ రోజునే ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా బుధవారం మేమంతా గ్రామాల్లో పింఛన్ల సొమ్ము కోసం ఎదురు చూస్తూ ఉన్నట్టు విచారణ చేపట్టిన ఎంపీడీవో, డిప్యూటి ఎంపీడీవోలకు వారంతా తెలిపారు. మధ్యాహ్నం, సాయింత్రం వరకు వేచి చూసినా తమకు నగదు పంపిణీ చేసే వేటనరీ అసిస్టెంట్ రాకపోవటంతో పాటు ఎన్ని ఫోన్లు చేసినా స్పందన లేకపోవటంతో అనుమానం వచ్చిన తామంతా ఎంపీడీవో, పోలీసు అధికార్లు కు పిర్యాదు చేసినట్టు తెలిపారు. వారు తెలిపిన వివరాల పై ఎంపీడీవో స్పందిస్తూ జిల్లా అధికార్ల దృష్టికి తెలిపామని లెట్ అయినా మీ పింఛన్ల పంపిణీ చేస్తామని వారికి తెలిపినట్టు ఎంపీడీవో ప్రసాద్ ఈ విచారణ అనంతరం ప్రకటించారు.

ప్రభుత్వం దేవాలయలు నిర్మాణాలకు దేవాదాయ శాఖ ప్రత్యేక కృషి

విశాలాంధ్ర-హుకుంపేట : ప్రభుత్వం దేవాలయలు నిర్మాణాలకు దేవాదాయ శాఖ ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా టిటిడిఏ ఇంజినీరింగ్ అధికారులు సత్తిబాబు, దినేష్‌లు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన హుకుంపేటలో రామల యం దేవస్థానం నిర్మాణం చేయ లని భక్తులు గతంలో టిటిడిఏ దేవాదాయ శాఖకు ధరఖాస్తులు అందించటంతో అల్లూరి జిల్లా దేవదాయ అధికారులు వచ్చి స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంగాలోని హిందువు దర్మం పట్టించి భక్తులు దేవలయలు నిర్మాణాలు కావా లని తమ శాఖలో ధరఖాస్తులు చేస్తే గ్రామంలోని ఎట్టి వంటి గొడవలు లేకుండా 10 సెంట్ల స్థలం కేటాయించినట్లయితే తమ శాఖ పరిశీలించి నిధులు విడుదల చేస్తామని వారు తెలిపారు. గ్రామంలోని రామలయం దేవస్థానం నిర్మా ణం చేయటనికి ప్రత్యేక స్థలం గ్రామస్తులు కెటాయించి తమకు చూపిం చాటంతో 20 లక్షలు వరకు టిటిడిఏ నుంచి నిదులు మంజూరు చేయుటకి ప్రతిపధన చేసి పంపుతున్నా మని భక్తులకు తెలిపారు. మరో వారంలోపు తమ గ్రామనికి రామాలయం నిర్మాణంకు కొలతలు చేసి పనులు ప్రారంభం చేసే చర్యలు తీసుకోటం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. దీనిని భక్తులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కోమ రమ్మ ,వార్డు మెంబర్ నాగుబాబు, భక్తులు కాం తమ్మ, సూర్యకాంతం నైని సత్తిబా బు, సాగరి సత్యవతి, సావిత్రి, లక్ష్మయ్య, టిడిపి నేతలు భక్తులు పాల్గోన్నారు.

సుంద్రుపుట్టులో' 'రైతన్న మీకోసం'

- పక్రుతి వ్యవసాయంవైపు అందరూ అడుగులు వెయ్యాలి

- వ్యవసాయ శాస్త్రవేత్త పి ప్రదీప్‌కుమార్

విశాలాంధ్ర-పాడేరు : పకృతి వ్యవసాయం వైపు అందరు అడుగులు వెయ్యాలని మన మన్య ప్రాంతంలో అనుకూలమైన పంటలను అలవరుచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త పి ప్రదీప్ కుమార్ అన్నారు. పాడేరు మండల కేంద్రం సుంద్రుపుట్టు గ్రామం రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్త పి.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ, లోచలిపుట్టు, సుంద్రుపుట్టు, పాతపాడేరు, కొత్తపాడేరు గ్రామాల రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త పి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మన ఏజెన్సీలో అనుకూలమైన విత్తనాలు సాగు చేయాలని, ప్రకృతి వ్యవసాయం వైపు అందరూ అడుగులువేయాలని, అధిక దిగుబడినిచ్చే పంటలు పండించాలని, ఏంటియూ 1248 వరి విత్తనాలు కొత్తగా మన గిరిజన ప్రాంతాలకు అనుకూలమన్నారు. పాడేరు పీసా యాక్ట్ మండల కార్యదర్శి బోనంగి రమణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అందరూ కూడా సాగుచేయాలని, డిజిటల్ గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసా కార్యదర్శి కొత్తగుల్లి సింహాచలం, అగ్రికల్చర్ అసిస్టెంట్ రంజిత్ ఫిషరీస్ అసిస్టెంట్ లీలప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు వ్యవసాయంలో లాభసాటి కావాలి

- అప్పుడే వారి ముఖాల్లో సంతోషం

- దానికోసమే పంచ సూత్రాల ప్రణాళిక

- రైతు సేవా కేంద్రంలోని రైతన్న మీకోసం వర్క్ షాప్‌లో టిడిపి పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు : రైతులకు వ్యవసాయం లాభసాటిగా చేయాలన్న దృక్పథంతోనే చంద్రబాబు నాయుడు పంచ సూత్రాల ప్రణాళికను తీసుకొచ్చారని తెలుగుదేశం పార్టీ పాడేరు ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. రైతన్న మీసేవ కార్యక్రమంలో భాగంగా రైతు సేవా కేంద్రంలోని అన్నదాతలతో కలిసి పాడేరు మండలం డోకులూరు పంచాయతీ డోకులూరు గ్రామంలో బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలని తెలియజేస్తూ ప్రతి రైతు ముఖంలో సంతోషం చూడాలన్నదే చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యం అని చెప్పారు. ఒక పక్క పీఎం కిసాన్ అన్నదాత - సుఖీభవ పథకం రూపంలో పెట్టుబడి సాయం అందిస్తూనే మరోవక్క సాంకేతికపరంగా సహకారం అందించాలని వినూత్న పద్ధతుల్లో సాగు చేసే విధానాలు తీసుకురావాలని ఆయన ఆలోచన చేశారన్నారు. అందులో భాగంగానే నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ఈ ఐదు అంశాలను ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని చంద్రన్న అడుగులు వేస్తున్నారన్నారు. ప్రధానంగా మార్కెట్, మరోవక్క వాతావరణం అనుకూల పరిస్థితులకు తగ్గట్టు పంటలు సాగు చేసే విధానంలో మార్పు రావాలని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. దీని వలన రైతులు అత్యధిక దిగుబడులతో పాటు మద్దతు ధర లభించేలా తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల నుంచి బయటపడడానికి కొంత సమయం పడుతుందని అందుకే క్రమేనా అదినాతన వ్యవసాయ పద్ధతులను పాటించేలా రైతులందరూ ఆలోచన చేయాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం రెండు విడుదలగా రూ. 14000 అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కింద పెట్టుబడి సాయం అందించిందని మరోపక్క బిందు సేద్యం ద్వారా రైతులకు ఉపయోగపడేలా 90 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ కావలసినటువంటి పరికరాలను అందిస్తుందన్నారు. సబ్సిడీపై మేలైన విత్తనాలను అందిస్తూనే ప్రతి ఎకరాకు నీరందించాలని ఉద్దేశంతో ప్రభుత్వ పని చేస్తుందన్నారు. దానికోసం నీటిపారుదల రంగంలో కూడా వినూత్న మార్పులు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్రా విజయ రాణి పాడేరు పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ బుజ్జి పాడేరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు అరకు పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి డిప్పల వెంకట కుమారి స్థానిక సర్పంచ్ కుర్రబోయినీ సన్నీ బాబు లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు సీదరి ధర్మారావు బూత్ కమిటీ అధ్యక్షులు బోయిన మచ్చ రాజు దూరు కృష్ణారావు చీకటి బొంజుబాబు గుందూరు అప్పలకొండ గ్రామ కమిటీ అధ్యక్షులు డి గొందూరు సాలెబు గంగాధర్ ఇంచార్జ్ మజ్జి సోమేశ్ కుమార్ బూత్ ఇంచార్జ్ వెటర్నరీ జిల్లా అధికారి జయరాజు గారు జె డి. అగ్రికల్చర్ అధికారులు ఎ డి .బి .ప్రభాకర్ ఏ వో లకే రవీంద్ర బాబు పాత్రుడు ఏ ఈ ఓ సూర్యనారాయణ నాయుడు వి హెచ్ ఏ ఆనంద్ అసిస్టెంట్ డాక్టర్ సురేష్ అగ్రికల్చర్ ఆర్టికల్చర్ వెటర్నరీ సిబ్బంది గ్రామస్తులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఢిల్లీ వైసిపి పార్లమెంటరీ కార్యాలయంలో ఘనంగా అరకు ఎంపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాడేరు : భారత రాజధాని (హస్తినా) ఢిల్లీ వైసిపి పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో వైసిపి పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన ముద్దుబిడ్డ అరుకు పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ)గుమ్మ తనూజరాణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అరుకు పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ)గుమ్మ తనూజరాణికి వైసిపి పార్టీ రాజ్యసభ సభ్యులుఆళ్ల అయోధ్య రామ రెడ్డి,పిల్లి సుభాష్ చంద్రబోస్,గొల్ల బాబూరావు,మేడా మల్లికార్జున రెడ్డి,తిరుపతి పార్లమెంట్ సభ్యుడు (ఎంపీ)మద్దెల గురుమూర్తి,వైసిపి పార్టీ యువ నేత (మన్యం జగన్)చెట్టి వినయ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయుస్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.అలాగే అరకు పార్లమెంటు పరిధిలో అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో వైయస్సార్ సిపి పెదబయలు మండల అధ్యక్షులు మజ్జి చంద్రబాబు,ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు పాంగి పద్మారావు ,పెదబయలు మండల వైసీపీ జడ్పీటీసీ కూడ బొంజుబాబు,అరకు నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు సందడి కొండబాబు, పెదబయలు మాజీ ఎంపీపీ జర్సింగి సూర్యనారాయణ, సీనియర్ వైసీపీ నాయకులు గంపరాయి సూరయ్య, గోమంగి మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం ,రూడకోట సర్పంచ్ కాతరి సురేష్ కుమార్ పెదబయలు మండలం వైసీపీ సీనియర్ నాయకులు రూడా లక్ష్మణ్ వైసీపీ యువనాయకులు కుంబిడి యువరాజ్, గంపరాయి రవివర్మ, కుంబిడి విక్టర్, నాని, బాలాజీ, అఖిల్, చంటి,సంతోష్, తదితరులు కేక్ కట్ చేసి ఎంపీ తనుజారానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర
పేజి : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 4, డిసెంబరు 2025

వత్తిడి లేని ప్రణాళికలతో పరీక్షలకు సిద్ధం కావాలి : ఆర్జేడీ విజయ్‌భాస్కర్

విశాలాంధ్ర-కురుపాం : విద్యార్థులు వత్తిడి లేకుండా విద్య నభ్యసిస్తూ పబ్లిక్ పరీక్షలు కు సిద్ధం కావాలని ఆర్జేడీ విజయ భాస్కర్ విద్యార్థులు కు సూచించారు. బుధవారం స్థానిక ఏపి మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈసందర్భంగా 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులతో మాట్లాడుతూ సిలబస్ పూర్తి పరీక్షలు సంసిద్ధత పై ఆరా తీసారు. అవగాహన కలిగేలా విలువైన సలహాలు, సూచనలు చేశారు. పరీక్షలలో శత శాతం సాధించే దిశగా ఉపాధ్యాయులు అందరూ శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపించి మంచి మార్కులు సాదించాలని కోరారు. ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మణులు ,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చిన్నారులకు కాలంచెల్లిన బాల అమృతం పౌష్టికాహార ప్యాకెట్లు పంపిణీ...!

- బాధ్యత రాహిత్యంగా గోదాం ఇన్చార్జ్
- బాలమృతం ప్యాకెట్లలో చిన్నారులకు ఆహార కల్తీ
- గడువుతీరిన ప్యాకెట్ల పంపిణీకి కారకులు ఎవరు...?
- సిడిపిఓ పర్యవేక్షణ లోపం...!

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మూడేళ్లలోపు చిన్నారులకు అదనపు పౌష్టికాహారం అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బాల అమృతం ప్యాకెట్లు కాలం చెల్లినవి పంపిణీ చేశారు. ప్రతినెల టేక్ హెూమ్ రేషన్ విధానం ద్వారా 7 నెలల చిన్నారి నుంచి మూడేళ్లలోపు పసి పిల్లల వరకు బాల అమృతం ప్యాకెట్ల పంపిణీ జరుగుతుంది. ఈ ప్యాకెట్లు బస్తాల రూపంలో నేరుగా తెలంగాణ నుంచి ఆయా స్త్రీ శిశుసంక్షేమ శాఖ (ఐసిడిఎస్) ప్రాజెక్ట్ కార్యాలయానికి చేరుతాయి. ఒక్కొక్క బస్తాలో ఎనిమిది ప్యాకెట్ల బాలమృతం ఉంటుంది. వచ్చినా స్టాక్ ను సిడిపిఓ పరిరక్షణలో రికార్డు వర్క్ నిర్వహించి ,వచ్చిన స్టాక్ వివరాలు గోదాంలో కూడా ఇన్చార్జ్ భద్రపరుస్తాడు. ఈ ప్రక్రియలో ప్రభుత్వానికి ప్రాజెక్టులో ఎంతమంది బాల అమృతం లబ్ధిదారులు ఉన్నారు, పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా తెలియజేస్తారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చిన బాలమృతం స్టాక్ వివరాలను పరిశీలించి, వాటి యొక్క నాణ్యత, గడువు తదితర పూర్తి వివరాలను స్థానిక ప్రాజెక్ట్ సిడిపిఓ పర్యవేక్షించాలి. అనంతరం కేంద్రాలకు తరలింపు ప్రక్రియ జరుగుతుంది. అయితే స్థానిక పార్వతీపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మాత్రం సిడిపిఓ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. బాలమృతం పథకం ద్వారా వచ్చిన అదనపు పౌష్టికాహార ప్యాకెట్లు కాలం చెల్లినవి అయినప్పటికీ వాటిని పరిశీలించకుండా కేంద్రాలకు తరలించడం అసలు బాగోతం బయటపడింది. గత నవంబర్ నెలలో ప్రాజెక్టుకు సంబంధించి 2786 బాల అమృతం ప్యాకెట్లు ప్రభుత్వం నుంచి వచ్చాయి. వీటిలో మున్సిపాలిటీకి 1635 పంపిణీ చేయగా మండలానికి సంబంధించి 1651 ఇచ్చారు. వాస్తవానికి ఈ పంపిణీ చేసే బాలమృతం ప్యాకెట్ల యొక్క కాల పరిమితి మూడు నెలలు ఉంటుంది. గాని నవంబర్ నెలలో ఇచ్చిన ప్యాకెట్లపై కాలపరిమితి చివరి తేదీ 23/11 ఉన్నప్పటికీ, దానిని ఏ ఒక్కరు పరిశీలించకుండా కేంద్రాలకు తరలించి అక్కడి నుంచి టేక్ హెూమ్ రేషన్ ద్వారా చిన్నారుల తల్లితండ్రులకు ఇచ్చారు. ఒక్కో ప్యాకెట్టు బరువు 2.5 కేజీ ఉంటుంది. మూడేళ్ల లోపు చిన్నారులు ఎక్కడా కూడా మినరల్స్ విటమిన్స్ ఐరన్ క్యాల్షియం తదితర పౌష్టికాహార లోపంతో ఉండకూడదని ఉద్దేశంతో పంపిణీ అవుతున్న బాలమృతం ప్యాకెట్లలో కాలం చెల్లినవి కావడం అవి పరివేక్షించకుండా కేంద్రాలకు సరఫరా చేసి చిన్నారుల ఆరోగ్యంతో ఆడుకుంటున్నా రంటే ఎంత చెత్తశుద్ధిగా ఐసిడిఎస్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు అర్థం చేసుకోవచ్చు. ఈ బాలామృతం ప్యాకెట్లలో అనేక పోషకాలతో కూడుకున్న పౌష్టికాహారం ఉంటుంది. దీనిని 7 నెలల చిన్నారుల నుంచి మూడేళ్ల పసిపిల్లల వరకు క్రమం తప్పకుండా ఇస్తే వారిలో రక్తహీనత నివారించడమే కాకుండా పౌష్టికాహార లోపం లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో శిశువు ఎదుగుదల ఉండాలన్నది ప్రధాన ఉద్దేశం. గాని గత నవంబర్ నెలలో జరిగిన ఈ బాలమృతం ప్యాకెట్ల పంపిణీలో ఇంత నిర్లక్ష్యంగా పర్యవేక్షణ లేకుండా జరగడం వివాదాస్పదమవుతుంది. పలు కేంద్రాల్లో ఇప్పటికే చిన్నారులకు వీటి పంపిణీ ప్రక్రియ జరగ కొన్ని చోట్ల ఇప్పటికీ కాలం చెల్లిన ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి.

సూపర్వైజర్లకు సమాచారం ఇచ్చాము : గత నవంబర్ నెలలో బాలమృతం ప్యాకెట్ల పంపిణీలో మూడు నెలల కాలపరిమితిలేని ప్యాకెట్లు రావడంతో వాటిని సేకరించాలని సూపర్వైజర్లకు సమాచారం ఇచ్చామని, అయితే స్టాక్ వచ్చే సమయంలో అవి బస్తాల రూపంలో ఉండడంతో కాల పరిమితి తేదీను పరిశీలించలేదని గోదాం ఇన్చార్జ్ అప్పారావు వివరించారు. ఇప్పటికీ గోదాంలో కాలం చెల్లిన బాలమృతం ప్యాకెట్లు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో అటువంటి తప్పిదాలు జరగకుండా క్షుణ్ణంగా పరిశీలించమని తెలిపారు.

బాధ్యత, పర్యవేక్షణ లేని సిడిపిఓ : తన ప్రాజెక్టు పరిధిలో సక్రమంగా జరగాల్సిన బాలమృతం ప్యాకెట్ల పంపిణీ లో కాలం చెల్లినవి కేంద్రాలకు తరలించిన దీనిపై సిడిపిఓ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని పలువురు తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నారులకు పంపిణీ చేయాల్సిన సరుకులు పట్ల ఇంత మొండిగా నిర్లక్ష్యంగా ఉంటారని వారు ప్రశ్నిస్తున్నారు. కాలం చెల్లిని ఆహారం తిని తమ చిన్నారులు అనారోగ్య పాలైన మృత్యుభారిన పడిన దానికి బాధ్యత ఎవరు వహిస్తారని అంటున్నారు. కాలం చెల్లిన బాలమృతం ప్యాకెట్ల పంపిణీ వ్యవహారంలో ఉన్నతాధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో లేక మామా అని ఇలా చూసి ఎలా వదిలేస్తారో వేచి చూడాలి.

పనుకుపేటలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం :మండలంలోని పనుకుపేట గ్రామంలో బుధవారం నాడు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా కొనియాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామాల్లో దాన్యం కొనుగోలు చేసిన వెంటనే చెల్లింపులు చేస్తుంది ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎల్లప్పుడూ రైతు సంక్షేమం గూర్చి ఆలోచన చేస్తారని, పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు శత శాతం రాయితీపై డ్రిప్పును, సాంకేతిక పరికరాలు రాయితీపై అందజేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రైతులకు సాగునీరు అందించడం పై ప్రత్యేక శ్రద్ధ చేసుకుంటున్నారని తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకం ద్వారా ఏడాదికి 20 వేల రూపాయలు అందజేస్తున్న ఘనత కూడా ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, తహసిల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్, ప్రజా ప్రతినిధులు,టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

38

మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం కవిరిపల్లి గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రభందకులు ఎమ్. శ్రవణ్ కుమార్ నాయుడు, మండల వ్యవసాయ అధికారిని చింతల భారతి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజనల్ టెక్నికల్ లీడ్ కె. ప్రకాష్, రిజనల్ యాంకర్ హేమసుందర్ పాల్గొని, రైతులకు ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రతీ రైతు చేయవలసిన అవసరం వచ్చిందని, మన ఆరోగ్యం మనమే కాపాడుకోవాలని, అలాగే నేలను సారవంతం చేయాలని, ఖరీఫ్ లో నవధాన్యాలు వేస్తే, భూమికి కావలసిన పోషకాలు అందుతాయని, రబీ సీజన్లో మినుములు, పెసలు, మొక్కజొన్న ప్రధాన పంటతో పాటు అంతర పంటలు, అనుభంద పంటలు వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భూమిని ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంటతో కప్పి ఉంచాలని, నేలను పంటలతో కప్పి ఉంచడం వల్ల జీవవైవిధ్యం పెరుగుతుందని, అలాగే సూర్యకిరణాలు నేరుగా నేల మీద పడకుండా ఉండి తేమ సామర్థ్యం పెరిగి, వానపాములు, సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, వెట్నారి అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, మరడాన శ్రీరాములు, ఐసిఆర్పీలు రెడ్డి సుందరరావు, చింతాడ లక్ష్మణ, రైతులు పాల్గొన్నారు.

ఫజుల్లాబాద్ కబడ్డీ పోటీ విజేతలకు కంబాల బహుమతులు ప్రదానం

రూ.50 వేలు నగదు, ట్రోఫీలు మెడల్స్ అందజేత

విశాలాంధ్ర-దేవీపట్నం : శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహెూత్సవాలు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం ఫజుల్లాబాద్ గ్రామంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత నెల 26వ తేదీన ప్రారంభమైన కబడ్డీ టోర్నమెంట్ పోటీలు మంగళవారం రాత్రి ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. హెూరా హెూరీగా జరిగిన ఫైనల్ పోటీలను తిలకించారు. ఫైనల్లో తాళరేవు మండలం రామన్నపాలెం టీం మొదట స్థానంలో నిలబడగా, ఠాగూర్ పాలెం టీం రెండోవ స్థానం, గాదరాడ టీం మూడోవ స్థానం, పెంటపల్లి టీం నాలుగోవ స్థానంలో విజేతలుగా గెలుపొందాయి. ఫైనల్లో గెలుపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేతకు 20 వేలు, రెండొవ బహుమతి 15 వేలు, మూడోవ విజేతకు 10, వేలు, నాలుగో విజేతకు 5, వేలు రూపాయలు చొప్పున 50,000 రూపాయలు నగదు పంపిణీ చేసి, టోఫీలు, మెడల్స్ అందజేశారు. అలాగే నలుగురు క్రికెట్ అంపైర్లు ఒకొక్కరికి 2,500 చొప్పున పది వేలు రూపాయలు అందజేశారు. బెస్ట్ రైడర్ కు మూడు వేలు, బెస్ట్ డిపెండర్ కు రెండు వేలు రూపాయలు నగదు అందజేశారు. బెస్ట్ ఆల్ రౌండర్, బెస్ట్ పెర్ఫార్మెన్స్ కు ట్రోఫీలు అందజేశారు. అలాగే కబడ్డీ కోర్టులో ముగ్గులు వేసిన ఇద్దరి యువతకు ఒక్కొక్కరికి 1,000 చొప్పున రెండు వేలు రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులకు యువతకు, తాను ఏప్పుడు అండదండగా ఉంటానని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన యువతకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణికంత, కర్రి మణికంత, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, మందపాటి సతీష్, కమిటీ సభ్యులు ఈత శివాజీ, ప్రగాఢ వీరబాబు, ఉల్లింగాల వీరబాబు, గుర్రం శివ, తాకారపు దివ్యశ్వర్ రావు, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడిసె పర్యాటకానికి ఆదివాసీల్లో వ్యతిరేకత

- గుడిసెలో అభివృద్ధి జరగకపోతే ఆపేస్తాం
- పీసా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీలో బుధవారం నిర్వహించిన పెసా గ్రామసభలో గుడిసె పర్యాటక ప్రాంతం పై ఆదివాసీలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.మారేడుమిల్లి పేరు చెప్పగానే గుర్తొచ్చే ప్రాంతం గుడిసె కొండలు.అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఈ పర్యాటక ప్రాంతన్ని విహరించటానికి వివిధ రాష్ట్ర పర్యాటకులు లోకల్ బొలెరో వాహనాల ద్వారా ఇక్కడికి చేరుకొని ప్రకృతి అందాలను విక్షిస్తుంటారు. అయితే ఈ పర్యాటకం వలన దీన్ని నిర్వహిస్తున్న అటవీశాఖకు తప్ప గుడిసె కొండకు అనుకునని వున్నా గ్రామాలకు ఎటువంటి ఆదాయం లేదని, మారుమూల గ్రామాల అభివృద్ధి కి ఉపయోగపడని పర్యాటకాన్ని నిలువరించాలని పాముల మామిడి, గుడిసె, చెలక వీది గ్రామాల పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు వందలాది గ్రామస్తుల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు.ఈ పీసా సభలో గుడిసె పర్యాటక ప్రాంతం పేరిట అటవీశాఖ అధికారులు లక్షలాది రూపాయులు వసూలు చేస్తున్నా డబ్బులు ఏమవుతున్నాయో మాకు తెలియటం లేదని కనీసం ఆ ఆదాయంలో గ్రామాలకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని ఆరోపించారు.గుడిసె పర్యాటకానికి సంబందించిన ప్రతి పైసలో గుడిసె గ్రామ అభివృద్ధి ఎంత వెచ్చించారో తెలపాలని కోరారు. అటవీశాఖ వాగ్దానం చేసిన వాటర్ ట్యాంక్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనులు నెరవేరలేదని, అంతేకాకుండా చెక్‌పోస్టులు పెంచి మరింత ఆదాయం సంపాదించడంపై మాత్రమే దృష్టి పెట్టారని గ్రామస్థులు మండిపడ్డారు. ఆదివాసీల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఏ ద్వారా ఇప్పటివరకు పాఠశాల పిల్లలకు పక్క భవనం నిర్మించపోవటం అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం అని, గ్రామాల అసలు సమస్యలను పక్కనపెట్టి పర్యాటక ప్రాజెక్టులపైనే అధికారులు దృష్టి పెట్టడం సమాంజసం కాదని ఖండించారు. ఇదిలావుంటే "మా గ్రామాల అభివృద్ధి జరగకపోతే గుడిసె టూరిజంను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించము" అని గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. అందువల్ల, గుడిసె టూరిజంను వ్యతిరేకిస్తూ పెసా గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ గ్రామసభలో ప్రజా ప్రతినిధులు ఎంపిటీసీ సభ్యురాలు బున్నమ్మ, అందాల మంగిరెడ్డి, సాదల సోమిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, పాముల మామిడి రవింద్రరెడ్డి, లింగారెడ్డి, ఎగవలస రత్నారెడ్డి, సాదల కొమ్మిరెడ్డి, కోండ్ల పెద్ద కొమ్మిరెడ్డి, సిబిడి సభ్యుడు కోండ్ల చిన్నారెడ్డి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు.

రైతన్న మీ కోసం వర్కుషాప్

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవీపట్నం మండలంలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం వర్క్ షాప్ బుధవారం నిర్వహించబడింది. ఇందులో ముఖ్యంగా గత నెల 24 నుండి 29 వరకు ప్రతి గ్రామంలో ,ప్రతి ఇంటికి రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలలో రైతులతో మరియు గ్రామ పెద్దలు, ఆదర్శ రైతులు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన ఐదు పంచ సూత్రాలు అనగా నీటి భద్రత ,డిమాండ్ ఉన్న పంటలు పండించడం ,అగ్రికల్చరల్ టెక్నాలజీ ,ఫుడ్ ప్రాసెసింగ్, రైతులకు ప్రభుత్వం మద్దతు , పాడి పశువులు ,,ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించుట , ఋణ సదుపాయం, మొదలగు అంశాల పై ప్రతి రైతు సేవ కేంద్రంలో చర్చించి ,ఒక ప్రణాళిక తయారు చేయడం జరుగుతుంది అలాగే రాబోయే మూడు సీజన్లో వేసే పంటలు, దానికి సంబంధించిన నివేదికలను రూపొందించడం జరుగుతుంది. అన్ని రైతు సేవా కేంద్రాలలో వచ్చిన నివేదికలను మండలం నివేదిక తయారుచేసి తదుపరి నియోజకవర్గస్థాయి నకు పంపించి అక్కడ నుండి జిల్లా స్థాయి వరకు పంపించి ,చివరిగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శరభవరం గ్రామ సర్పంచ్ శ్రీమతి కొమరం లక్ష్మీదేవి, గ్రామ ఉపసర్పంచ్ కేతమల్లీ వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను డిసిసి చైర్మన్ పరిశీలన

విశాలాంధ్ర-సీతంపేట : కొత్తూరులో గిరిజన

సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణ అభివృద్ధి పనులను జిసిసి చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి బంకును ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో టిడిపి పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవి, జిసిసి డిఎం సంధ్యారాణి, జీసస్ మేనేజర్ దాసరి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన చెత్త ఇబ్బంది పడుతున్న వాహనదారులు

పట్టించుకోని మండల స్థాయి అధికారులు

విశాలాంధ్ర-కొమరాడ : పార్వతిపురం నుండి రాయగడ వెళ్లే వాహనదారులు గుమ్మడ గ్రామ పంచాయతీ సమీపంలో రోడ్డు పక్కనే చెత్త వేయడంతో ఇటు వాహనదారులు అటు ప్రజలు రోడ్డుమీద ప్రయాణించాలంటే రోడ్డు ఇరువైపులు చెత్తాచెదారం ఉండడంతో చెత్త చెదారం రోజులు బట్టి నిలవండడంతో రోడ్డు పక్కన ఉన్న చెత్త కంపు కొడుతుంటే గ్రామపంచాయతీ అధికారి మండల పరిషత్ అధికారులు గాని కనీసం ఈ రోడ్డు పక్కన ఉన్న చెత్త గమనించకపోవడం చాలా విడ్డూరమని రోజు ఇదే రహదారిపై మండల పరిషత్ అధికారులు రాకపోకలు కొనసాగుతున్నప్పటికీ కనీసం రోడ్డు పక్కనున్న చెత్త చెదారం పట్టించుకోకపోవడం గ్రామాల్లో చుట్టుపక్కల ఉన్న పంచాయతీ ప్రజలు దురవాసన రావడంతో రోడ్డుపై రాకపోకలు పోకలు చేయాలంటే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రతి పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలని మంచి సంకల్పంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు కే పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడవాలని ఉద్దేశంతో గ్రామపంచాయతీలకి కూటంకూటం ప్రభుత్వ ఏర్పడిన తర్వాత కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీలు పరిశుభ్రతంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు మంజూరు చేసినప్పటికీ కనీసం గుమ్మడ పంచాయతీ రోడ్డు పక్కన చెత్తాచెదారమే ఉదాహరణ ఇప్పటికైనా జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు స్పందించి రోడ్డు పక్కనున్న చెత్త చెద తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

శీతాకాల రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం : డాక్టర్ హేమాక్షి

విశాలాంధ్ర-బెలగాం/సీతానగరం : శీతాకాలంలో ప్రబలే రుగ్మతలకు ఆయుర్వేద ఔషధాలతో మెరుగైన ఆరోగ్య ఫలితాలు ఉంటాయని సీతానగరం మండలం బూర్జ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి సూచించారు. బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో రోగులకు తనిఖీలు చేస్తూ శీతాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, నివారణోపాయాలపై బుధవారం పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కాలంలో ముఖ్యంగా పడిసం, దగ్గు, ఆయాసం, ఉబ్బసం, గొంతునొప్పి, చర్మం పొడిబారడం, జుట్టు రాలుట, వాత నొప్పులు, కాళ్ళు పగుళ్ళు, మలబద్ధకం, దంత నొప్పులు, నోటి దుర్వాసన మొదలగు సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, నివారణకు పలు ఆయుర్వేద మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. మన పరిసరాల్లో ఆయుర్వేద గుణాలున్న ఔషద మొక్కలు, ఇంటి వద్ద చిట్కాలు కూడా శీతాకాల రుగ్మతకు ఎంతగానో దోహద పడతాయన్నారు. వేడినీటిలో కర్పూరం, పసుపు, తులసి ఆకులు వేసి ఆవిరి పట్టడం ద్వారా పడిశం, గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చన్నారు. మనకు అందుబాటులో ఉన్న నేలవాము, కానుగ, ఖదిర వంటి వాటితో పళ్ళు తీసుకోవడం ద్వారా నోటి దుర్వాసన, దంత నొప్పులకు మంచిదన్నారు. ఇలా మన దేశ ఆయుర్వేద వైద్య విధానానికి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలియజేశారు. ప్రజల అవగాహనకు ఔషద గుణాలున్న మొక్కలను వైద్యశాల ప్రాంగణంలో వేయడం జరిగిందన్నారు.

జడ్పీ పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-కురుపాం : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టీ.శంకరరావు ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి సందేశాతాత్మక కార్యాక్రమాలు వలన ప్రత్యేక అవసరాల గల పిల్లల ఎదుగుదలకు, మానసికఉత్తేజాన్ని ఇస్తాయని, మనో ధైర్యాన్ని పెంపొందించవచ్చన్నారు. సదరం సర్టిఫికెట్స్ దివ్యంగుల పిల్లలకి తల్లిదండ్రులు చేయించడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులవుతారని, తల్లిదండ్రులు అందరు విషయాలపై అవగాహనా కల్గి ఉండాలి అన్నారు, అవయవలోపాన్ని మరచి, స్వసక్తితో గర్వంగా జీవించాలి అని, అనంతరం ఆటలపోటీలో గెలిచినా విద్యార్థులు బహుమతులు అందజేశారు. మండల పరిషత్ పాఠశాల కురుపాం 1-ఉపాధ్యాయులు, మంతివలస ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్స్ ఎం గౌరిశ్వరి, ఎస్.శ్రీదేవి, తల్లిదండ్రులు పాలొగొన్నారు.

భవిత సెంటర్‌కు జమాల్ ఖాన్ భరోసా

అంగవైకల్య పిల్లలకు ఆసరా...

విశాలాంధ్ర-చింతూరు : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్‌ఖాన్ ఐఇఆర్‌సి భవిత సెంటర్ ను సందర్శించినారు. భవిత సెంటర్ కు తన వంతు భరోసా ఆసరా ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేస్తూ వికలాంగుల పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వికలాంగ పిల్లల తల్లిదండ్రులకు పిల్లలకు భోజన ఏర్పాట్లు చేసి 35 మంది వికలాంగ పిల్లలకు రగ్గులను అందజేశారు. చలికాలం కావడంతో పిల్లలు చలికి ఇబ్బంది పడుతున్నారని గుర్తించి ఆయన స్వయంగా భవిత సెంటర్ నిర్వాహకులకు అందజేశారు. మానసిక శారీరక వికలాంగులు పట్ల అందరూ మానవత్వంతో తగిన సహాయం చేయాలని భగవంతుడు అన్ని అవయవాలతో పరిపుష్టిగా సృష్టించిన మనుషులు వారిపట్ల దయా కరుణ చూపించాలని తెలిపారు. అంగవైకల్యం మనుషులకు అడ్డంకి కాదని ఎంతోమంది ఈ భవిత సెంటర్ నుండి పదవ తరగతి, ఉన్నత చదువులను అభ్యసించడం పట్ల ఆయన నిర్వహకులను అభినందించారు. వికలాంగుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఎంతో గొప్పదని ఎంతో ఓర్పు సహనం కావాలని అంతటి అవకాశం కలగటం కూడా అదృష్టమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, సాల్మన్ రాజు,జానీ, ట్రస్ట్ సభ్యులు, భవిత సెంటర్ నిర్వాహకులు శ్యాంసుందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

యోగ, ప్రాణాయామ మూలకర్త దత్తాత్రేయుడు

ప్రముఖ జ్యోతిష్య ప్రవీణ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ వెల్లడి

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మార్గశిర మాసం పౌర్ణమి రోజున దత్తాత్రేయుని అనుగ్రహం కోసం ఉపవాసం చేయడం, పూజించడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దత్తాత్రేయుని పూజించడం ద్వారా పూర్తికాని పనులు పూర్తవుతాయని విశ్వాసం. సంతానం కోసం ఎదురుచూసే దంపతులు దత్తాత్రేయుదుని పూజించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. దత్తాత్రేయుని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు లభించడంతో పాటు అన్ని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని వేమకోటి వాస్తు జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహశర్మ వెల్లడించారు. గురువారం దత్తాత్రేయ జయంతి విశిష్టత గురించి వేమకోటి జ్యోతిషాలయం జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహశర్మ భక్తులకు వివరించారు. దత్తాత్రేయ జయంతి గురువారం కావడం విశేషమైన పర్వదినం అని తెలిపారు. మార్గశిర శుద్ధ పూర్ణిమనాడు అత్రి అనసూయలకు దత్తాత్రేయుడు జన్మించినట్లు పురాణము ద్వారా తెలుస్తోందన్నారు.త్రేతా యుగములో ఆది గురు స్వరూపములో దత్తాత్రేయుడు దర్శనమిచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయని శ్రీవేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహశర్మ పేర్కొన్నారు. బ్రహ్మ, విష్ణు, శివ,త్రిమూర్తి స్వరూపముగా మూడు తలలతో ఆరు చేతులతో దత్తాత్రేయుడు మనకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు. దత్తాత్రేయుడు స్మర్తగామి అంటే స్మరించిన వెంటనే దర్శనం ఇస్తారన్నారు. దత్తాత్రేయుడు భక్తులు గురు చరిత్ర పారాయణము అతి ముఖ్యమైనదిగా భావిస్తారన్నారు.అదే విధంగా భక్తులకు శ్రీ క్యూఅనఘాదేవి సమేత దత్తాత్రేయునిగా దర్శనం ఇస్తున్నారన్నారు.ఈ మార్గశిర పూర్ణిమ నాడు దత్త జయంతిగా అన్ని పుణ్య క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహిం చడం జరుగుతుందని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ పేర్కొన్నారు.

హమలీల వేతన బకాయిలపై ఆందోళన

విశాలాంధ్ర-జి.మాడుగుల : హమలీల వేతన బాయిలు చెల్లంచాలని స్థానిక ఎంఎల్‌సీ పాయింట్ వద్ద మంగళవారం రెండో రోజు ఆందోళన చేపట్టారు. ఎఐటీయూసీ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పందుబాబు ఆధ్వర్యంలో విధులకు బహిష్కరించారు. ఈ సందర్భంగా పండుబాబు మాట్లాడుతూ.. హమలీల వేతనాల బకాయిలు చెల్లించక అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీసీసీ అధికారుల నిర్లక్ష్యంతోనే వేతనాలు చెల్లింపుల్లో జాప్యం జరిగిందని వారు ఆరోపించారు. వేతన బకాయిలను అడిగితే పొంతన లేమి సమాదానాలు చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి రెండుల నెలల బకాయి వేతనలు విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.బాబురావు, జి.శ్రీనుబాబు, నానిబాబు, కెశ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకులు

విశాలాంధ్ర-పార్వతీపురం: స్థానిక ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ చింతల చలపతిరావు దిగ్విజయంగా పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా పుష్పగుచ్ఛంలనుఅందజేసి,కేకునుకోసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలోకళాశాల వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ అధ్యాపకురాలు కె.రోజా, ఎన్ సి సి కెప్టెన్ గుప్తా,అధ్యాపకులు ఎన్ సత్యనారాయణ, కె .శంకరరావు, ఎం సౌజన్య, బంకురు తిరుపతిరావు, ఎం.రమేష్,వైకుంతరావు,ఎంఎల్లంనాయుడు,కె శ్రీనివాసరావు,శంకరరావు, పల్గునరావు, ఎన్ వెంకటరమణ, ఉమామల్లేశ్వరి, బి .గౌరీశంకర్రావు, టి కిషోర్ కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమసుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు,వాసు,సురేష్, నవీన్ కుమార్లు పాల్గొన్నారు

రైతు సేవ కేంద్రాలలో రైతన్న-మీకోసం కార్యక్రమం

విశాలాంధ్ర- ముంచంగిపుట్టు :అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండల పరిధిలో గల అన్ని రైతు సేవ కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతన్న-మీకోసం కార్యక్రమం గత సోమవారం నుంచి వారం రోజులుగా కార్యక్రమం నిర్వహించామని వ్యవసాయ శాఖ అధికారి జి మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒక్కరోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించినటువంటి క్రింది అంశాలు రైతులందరికీ తెలియజేయడం జరిగింది. నీటి భద్రత పై వ్యవసాయ భూములు దగ్గరలో ఉన్న కాలువలను గెడ్డలు పిల్ల కాలువలు నీటిని సక్రమంగ ఉపయోగించుకొని పంటలు పండించడం పై రబీ పంట కాలం లో వరి పంటకు ప్రత్యామ్నాయంగా గా రాగులు మినుములు వేరుశెనగ మరియు మొక్కజొన్న వంటి పంటలు పండించే విధంగా అవగాహన కల్పించి, భూమి యొక్క తేమ శాతం తక్కువ గా వినియోగించే పంటలు సాగు చెయ్యటం సూక్ష్మ సేద్యం బిందు సేద్యం మరియు తుంపర్ల సేద్యం వంటి ఆధునిక పద్ధతులు ఉపయోగించి పంటలు పండిస్తూ నీటిని సద్వినియోగం చేసుకోవాలి రైతులకు రాయితీ పై బిందు తుంపర్ల సేద్యం యొక్క పరికరాలు ఇవ్వడం దిగుతుంది మన ఏజెన్సీ ప్రాంతాల్లో అధిక వర్షపాతం ఉన్నది కనుక చెక్ డ్యామ్ లు కట్టడం ఎటావాల పొలాలలో ట్రెంచ్ లు ఏర్పాటు చెయ్యడం వలన వర్షపు నీటిని నిలువ ఉంచి పంటలకొరకు ఉపయోగించవచ్చు తద్వారా భూగర్భ జలాలను కాపాడుకోవాలి డిమాండ్ ఆధారిత పంటలు రైతులందరూ అధిక దిగుబడులు మరియు అధిక లాభం వచ్చే పంటల పై మొగ్గు చూపాలి మార్కెట్ వద్ద అధిక ధర పలికే పంటలు రాజ్మా , రాగులు, చిరుధాన్యాలు ఉద్యాన పంటలు అయిన వంటి డ్రాగన్ ఫ్రూట్,స్ట్రాబెర్రీఅవకాడో అలాగే మిరియాలు కాఫీ పంటల పై దృష్టి చూపాలి. పంట వైవిధ్యీకరణ చెయ్యడం వలన కూడా లాభం చేకూరుతుంది ఒకే ప్రదేశం పండించవచ్చు కాఫీ ,మిరియాలు పంటల మధ్య నీడ ఇచ్చే చెట్లుగా పనస నేరేడు అవకాడో మొక్కలను వెయ్యడం అలాగే పసుపు, పిప్పళ్ళు వలన అధిక దిగుబడి మరియు రైతుకు మంచి ఆదాయం వస్తుంది. ఆధునిక యంత్ర పరికరాలు సూక్ష్మ సేద్యం పరికరాలు ఉపయోగించి పంట దిగుబడి పెంచవచ్చు డ్రోన్లను వినియోగించి తక్కువ సమయంలో పురుగు నివారణ చేయవచ్చు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రైతుల పండించిన పంటల విలువలు మరియు దాని యొక్క ధర పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయుటకు అందరూ కృషి చెయ్యాలి. ఆ ప్రాంతం లో ఏ పంట ఎక్కువ పండుతుంది దాని ఆధారం గా దానికి సంబంధిత ప్రాసెసింగ్ యూనిట్ పెట్టం వలన రైతులకు అధిక లాభం కలుగుతుంది ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ గా పండే పసుపు కాఫీ అల్లం చింతపండు మరియు మిరియాలు పంటలకు తగిన ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చు అలాగే రైతు పండించే కొన్ని పంటలకు మద్దతుదర వచ్చేవరకు, తక్కువ కాలం బయట నిలువ ఉండే పంటలకు కోల్డ్ స్టోరేజీలను నిర్మించిన యడల పంటకి మంచి ధర వచ్చిన సమయంలో రైతులు అమ్మడానికి వీలవుతుంది . ప్రభుత్వం నుంచి మద్దతు రైతులకు పెట్టుబడి సహాయం క్రింద అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా ఏడాదికి 20,000 పెట్టుబడి సహాయం రైతు పండించిన పంటకు రాష్ట్ర ప్రభుత్వం మంచి మద్దతు ధర ఇవ్వడం జరుగుతుంది మద్దతు ధరల ఆధారంగా పంటలకు తగిన గిట్టు బాటు ధర వస్తుంద రైతు పంట పండించడం కొరకు పెట్టుబడి కొరకు పంట రుణాలు సకాలంలో తక్కువ వడ్డీకి ఇవ్వడం జరుగుతుంది పంట రుణాలు తీసుకున్న వారికి మరల రుణం పొందాలంటే. రైతు సేవ కేంద్రం వద్ద వచ్చి మీ యొక్క దరఖాస్తులు సమర్పించి రెన్యువల్ కూడా చేయించడం జరుగుతుంది. పాడి రైతులకు అండ వ్యవసాయ పంటలతో పాటు పాడి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది ఆవులకు మేకలకు ఆరోగ్య వంతమైన గడ్డి విత్తనాలు ఇవ్వడం సీజనల్ వ్యాధులకు పశు సంవర్ధక సిబ్బంది తక్షణమే చికిత్స చెయ్యడం పశువుల నుంచి వచ్చే వ్యర్థాలను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం చేయడం సేంద్రియ వ్యవసాయంలో భాగంగా ఘనజీవమృతం, ద్రావజీవామృతం, వేపనునే వినియోగించి చీడ పీడల నివారణ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధర భూమి సారం పెంచడం సేంద్రీయ వ్యవసాయ లో జీవామృతలు వేప నూనె వంటింది వాడి పంట లో వచ్చే కీటకనివారణ అలాగే వ్యాధులను సమర్థవంతంగా అరికడుతుంది పైన తెలిపిన అంశాలు ప్రతి రైతు సేవ కేంద్రం లోని ఉన్న సిబ్బంది తమ సేవ కేంద్రం పరిధిలో ఉన్న రైతులందరికీ తెలియజేయబడును ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు ఎఫ్.పి. ఓ సి.యన్.ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంపిటిసి సర్పంచ్ లు వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నతవిద్య అభ్యసనపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఆంధ్రాయూనివర్సిటీ ప్రొఫెసర్లు కృష్ణ, లలితభాస్కరి, రాధికలు

విశాలాంధ్ర-పార్వతీపురం : గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నతవిద్య అభ్యసనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్రాయూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ టి వి కృష్ణ,డి. లలిత భాస్కరి, బయోకెమిస్ట్రీ ప్రొఫెసర్ పి రాధికలు పిలుపునిచ్చారు. బుధవారంనాడు స్థానిక ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8వ తరగతినుండి 12వ తరగతి చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నతవిద్యపై ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో ముగ్గురు ప్రొఫెసర్లు విచ్చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు" %=బతీఖ్రీ అఅఙఖఙ్అజవ జాతీశీన్రతీఖఏఎవ%" కార్యక్రమంలో భాగముగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రాయూనివర్సిటీ ఈకార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు డీన్లు ప్రొఫెసర్ డి. లలిత భాస్కరి, ప్రొఫెసర్ టివి కృష్ణలు, బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ పి రాధికలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఉన్నత విద్యను తప్పనిసరిగా అభ్యసించాలని, దానిపై దానిపై అవగాహన పెంచడం కోసం ఇటువంటి అవగాహన తరగతులను ఆంధ్రా యూనివర్సిటీ జిల్లాకొకా నోడల్ కళాశాలను ఎంపిక చేసి నిర్వహిస్తుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై చక్కని అవగాహన కల్పించడంతోపాటు ఇటీవల కాలంలో సైబర్ మోసాలపైన అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉండే సందేహాలను నివృత్తి చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు అధ్యక్షతన ఈకార్యక్రమం నిర్వహించారు..ఈకార్యక్రమ ప్రధాన ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని ప్రిన్సిపాల్ వివరించారు. ఆంధ్ర యూనివర్సిటీ నుండి కళాశాలలో అవగాహన [illegible] నిర్వహించడానికి విచ్చేసిన ముగ్గురు ప్రొఫెసర్లకు ఘనస్వాగతం పలికారు. మేళతాళాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, కోలాటంతో, థింసా నృత్యాలతో స్వాగతం పలికారు.ఎన్ సి సి క్యాడెట్లు వారికి స్వాగతం పలకడంతో పాటు గౌరవవందనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి సీనియర్ లెక్చరర్ కె రోజా, అధ్యాపకులంతా కలిసి ఘనంగా వారిని సత్కరించారు. వారి చేతులమీదుగా కళాశాల ఆవరణలో మొక్కలనాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో నిర్వహించే ఈకార్యక్రమంపట్ల యూనివర్సిటీ ప్రొఫెసర్లు చాలా సంతృప్తి వ్యక్తం చేశారు.పార్వతీపురం చుట్టుప్రక్కల ఉండే జూనియర్ కళాశాల, హైస్కూల్లు విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ అధ్యాపకురాలు కె.రోజా, ఎన్ సి సి కెప్టెన్ గుప్తా,అధ్యాపకులు ఎన్ సత్యనారాయణ, కె .శంకరరావు, ఎం సౌజన్య, బంకురు తిరుపతిరావు, ఎం.రమేష్, వైకుంతరావు, ఎం ఎల్లంనాయుడు, కె శ్రీనివాసరావు,శంకరరావు, పల్గునరావు, ఎన్ వెంకటరమణ, ఉమామల్లేశ్వరి, గౌరీశంకర్రావు, టి కిషోర్ కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమసుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు,వాసు,సురేష్, నవీన్ కుమార్లు పాల్గొన్నారు.

గన్నవరంలో రైతన్న మీకోసం వర్క్ షాప్

విశాలాంధ్ర-ఎటపాక: ఎటపాక మండలంలోని గన్నవరం రైతు సేవ కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్ జె వి రామ్మోహన్రావు ఎంపీటీసీ సభ్యులు కంటే రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏడి ఏ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల వద్దకు వెళ్లి వారి యొక్క సమాచారాన్ని క్రోడీకరించి నేడు మండలంలోని ఎనిమిది రైతు సేవ కేంద్రాల్లో డేటాను విశ్లేషణ చేసుకుని ప్రస్తుత వరి పంట వచ్చే ఖరీఫ్ వరి పంటల్లో ఏ పంటలు ఎంచుకోవాలి రైతులకు ఏ పంటలు మన ఏరియాలో లాభదాయకంగా ఉన్నాయి ,జిడిపి పెంపుదల్లో పంటలు పెంపునకు కావలసిన ప్రోత్సాహకాలు రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలు అలాగే ఎరువులు తగ్గించడం వంటి విషయాలను చర్చించారు. ఎంపీటీసీ సభ్యులుకొంటె రాజు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారులు సర్వే చేసినప్పుడు తగిన సమాచారం అందజేయాలని అధికారులు అందుబాటులో ఉండి రైతులకు సాయం చేయాలని పంటల దిగుబడుల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. అలాగే ధాన్యం రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు బోళ్ళ పుల్లయ్య మాట్లాడుతూ జనసేన నాయకులు ములిసెట్టి శివాజీ గ్రామంలోని 50 మంది రైతులు పాల్గొన్నారు . ఈ వర్క్ షాప్ ద్వారా తయారు చేసుకున్న సమాచారం మండలం డివిజన్ నియోజకవర్గ స్థాయిలో పూర్తిచేసుకుని జిల్లా స్థాయికి పంపవలసిందిగా ఏ డి ఏ కోరి ఉన్నారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. దుర్గా రమేష్ , పంచాయతీ సెక్రెటరీ సింగవరపు సురేష్ సొసైటీ సీఈవో డి. నాగేశ్వరరావు, ఏ హెచ్ ఏ వెంకన్న బాబు, ఫిషరీస్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ఉల్లి ఉదయ్ కిరణ్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

షరతులు లేకుండా రైతులు నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్

విశాలాంధ్ర- జియ్యమ్మ వలస : రైతుల వద్ద నుండి ఏ విధమైనటువంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మన్యం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలంలోని దంగ భద్ర పంచాయతీ కేంద్రంలో రైతులు నూర్చిన ధాన్యాన్ని పరిశీలించారు అనంతరం ఆయన రైతులతో కలిసి నిరసన చేశారు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వాస్తవ పరిస్థితులు గ్రహించడం లేదని అన్నారు ప్రభుత్వం రైతులు వద్ద నుంచి 80 కేజీలు ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని చెబుతుంటే అదనంగా మరో నాలుగు కేజీలు ధాన్యాన్ని తీసుకుంటున్నారని మండిపడ్డారు దీనిపై పూర్తి దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత తుఫాన్ కారణంగా ధాన్యం తడిసిపోయే అవకాశం ఉన్నందున ఎటువంటి షరతులు లేకుండా ధాన్యానికి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే రైతులుతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం జియ్యమ్మ వలస మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో కలిసి మాట్లాడిన ఆయన కార్మికులను బానిసలుగా చేస్తున్న మేజర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పోస్టర్లను క్షేత్ర సహాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి కూరంగి సీతారాం తదితరులు పాల్గొన్నారు

రైతే రాజు అని నిరూపించిన ఘనుడు బాబే

మండల అధ్యక్షులు ఆనంద్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : రైతే రాజని నిరూపించిన ఘనుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ అన్నారు. మండలంలోని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ కార్యక్రమానికి బుధవారం ఉదయం 11:30 నిమిషాల నుండి ప్రారంభమైన కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు నిర్వహించిన రైతన్న నీకోసం కార్యక్రమాన్ని శ్రద్ధగా విన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ కని విని ఎరగని రీతిలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా కూటమి ప్రభుత్వం ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న గెన్ను, మాజీ ఎంపీపీ ధన్నే, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, మాజీ పీఎస్ఎస్ చైర్మన్ భాస్కరరావు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ తనుజారాణి జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఎటపాక: బుధవారం అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మా తనూజ రాణి జన్మదినోత్సవ సందర్భంగా ఎటపాక మండలం కేంద్రంలో ఉన్నటువంటి లిగ్రేస్ అనాథ వృద్ధాశ్రమంలోలి రాష్ట్ర యువజన నాయకులు, గొల్లపల్లి శివబాబు, ఎంబడి వినోద్ కుమార్ ఎంపీ జన్మదినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 7న జవహర్ నవోదయమెగా మోడల్ టెస్ట్

కరస్పాండెంట్ సరళ కుమారి వెల్లడి

విశాలాంధ్ర- జియ్యమ్మ వలస:మండలంలోని పెదమేరంగి కూడలిలో గల తిరుమల సాయి ఉన్నత పాఠశాలలో ఈనెల 7వ తేదీన జవహర్ నవోదయ మెగా మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి తెలిపారు.ఈ పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంగ్లీషు తెలుగు మీడియంలో జరుగుతుందని అన్నారు ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురిలో మొదటి బహుమతి 3000 /- రూపాయలు, రెండవ బహుమతి 2000 /- రూపాయలు,మూడవ బహుమతి 1000/- ఇవ్వనున్నట్టు ఆమె తెలిపారు అంతేకాకుండా జనరల్ విభాగంలో ఐదుగురు విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాల నుండి హాజరైన ఐదుగురు విద్యార్థులకు,ప్రైవేట్ పాఠశాల నుండి హాజరైన ఐదుగురు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఈ సెల్ నెంబర్లను 9989273672, 9866118298, నకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు

నాగూరు రైతు సేవా కేంద్రం పరిధిలో వర్క్ షాప్

విశాలాంధ్ర - గరుగుబిల్లి:రైతన్నా మీకోసం కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు అన్నారు.మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వ హించిన వర్క్ షాప్ లో పాల్గొన్న రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు మాట్లాడారు.రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆదిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పంటలు పండించే సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పెట్టుబడి సహాయం నిమిత్తం అన్నదాత సుఖీభవ నిధులు ఇచ్చి రైతులకు అండగా ఉన్నారని పేర్కొ న్నారు.అలాగే రైతు పండించే ధాన్యాన్ని 24 గంటల్లో నగదును జమ చేసి రైతు పక్షపాతి అని చంద్రబాబు నిరూపించుకున్నారని ఈసందర్భంగా మధుసూదన రావు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉల్లి భద్ర ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రైతన్నా మీకోసం

విశాలాంధ్ర- వి. ఆర్. పురం:అల్లూరి సీత రామరాజు జిల్లా మండల కేంద్రంలోని చిన్న మట్ట పల్లి గ్రామ సచివాలయం వద్ద బుధవారం అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి కిరణ్ రైతన్నా..మీకోసం కార్యక్రమంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతన్నా.. మీ కోసం కార్యక్రమం లో రైతలకు అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశ పెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలనికోరారు ఈ కార్యక్రమంలో రైతులు సోడే జోగారావు, పండా రత్తయ్య, దేవయ్య ,పూసం ముత్తయ్య, సోడే మో హన్ రావు, దండికొండ కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు వ్యాదులు, ఆరోగ్య అంశాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించాలి

ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర-బెలగాం:విద్యార్థులకు వ్యాదులు, ఆరోగ్య అంశాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. పార్వతీపురం మునిసిపల్ కొత్తవలస కెపిఎం ఉన్నత పాఠశాలను బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వైద్య, ఉపాధ్యాయ సిబ్బందితో విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ వివరాలపై సమీక్షించారు. ఆరోగ్య వివరాల రికార్డులు ఎప్పటికపుడు అప్డేట్ చేయాలన్నారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల లభ్యత, డబ్ల్యూఐఎఫ్ఎస్ కార్యక్రమ నిర్వహణపై సిబ్బందిని ఆరా తీసి, విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య అంశాలపై వారికున్న పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. ఆరోగ్య సూత్రాలను తెలియజేసే ఫ్లిప్ చార్టులు, కరపత్రాలను విద్యార్థులచే చదివించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో అనేక వ్యాధులను దూరంగా ఉంచవచ్చని వీటిలో ముఖ్యంగా చర్మ వ్యాధులు, నులిపురుగుల సంక్రమణ నియంత్రించవచ్చని తెలిపారు. చేతుల పరిశుభ్రతపై అందరిచే డెమో చేయించి ఆవశ్యకత తెలియజేశారు. జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని వీటి వల్ల ఆకలి మందగించి పోషకాహార లోపం ఏర్పడుతుందన్నారు. రక్తహీనత (ఎనీమియా), మలేరియా, జాండిస్, క్షయ, లేప్రసీ మరియు సీజనల్ వ్యాదులకు సంబంధించిన పరిజ్ఞానాన్ని అందించి అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది అన్ని పాఠశాలల్లో వీటిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా వై. గణేష్, డా. ఎంజిఎం. చాంద్, ప్రధానోపాధ్యాలు వై. అప్పలనాయుడు, ఇంచార్జి ఎం. నాగభూషణరావు, సూపర్వైజర్ ఇందిర, ఎఎన్ఎం సునీత, వైద్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జిఎఫ్ఎల్ఎన్ సర్వే వేగవంతం

విశాలాంధ్ర - బెలగాం : పాఠశాల విద్యా కమిషనర్ ఇచ్చిన గడువు సమీపిస్తుండడంతో ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక పాఠశాలలలో సిఆర్పిలు డైట్ విద్యార్థులు ఉమ్మడిగా నిర్వహిస్తున్న జిఎఫ్ఎల్ఎన్ సర్వే వేగవంతం చేశారు. డైట్ లెక్చరర్ శశిభూషణరావు మన్యం జిల్లా పరిశీలకులుగా బుధవారం వివిధ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి సర్వే పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ విద్యార్థులు సిఆర్పిలతో పాటు ఈ సర్వే వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ సెక్రటరీల సహకారం కూడా తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా చేస్తున్నట్లు చెప్పారు. జిఎస్ఎల్ఎన్ సర్వే చాలా చురుకుగా సాగుతుందని జోన్1 లో ఉన్న మన విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికి రెండు జిల్లాలలో కలిపి మొత్తం పాఠశాలలో సుమారు 80శాతం పిల్లల సర్వే పూర్తవుతుందని మిగిలిన 20 శాతం పిల్లల సర్వే రేపటికి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియజేశారు. సిగ్నల్ లేని చోట్ల మినహా మిగిలిన అన్ని పాఠశాలల్లో సర్వే చక్కగా సాగుతున్నట్లు తెలియజేశారు. సర్వేకు సహకరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర ఎపిసి కు సిఆర్పికు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జన్మదినం ప్రతి ఒక్కరికి పర్వదినం

విశాలాంధ్ర - చింతపల్లి :- అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజ రాణి ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు తనుజారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల వద్ద ఎంపీపీ ఛాంబర్ లో వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గుణ బాబు, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ లతో కలిసి వారు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్న తనుజారాణి ఇటువంటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

కూటమి రైతు పక్షపాత ప్రభుత్వం రాష్ట్ర విప్ జగధీశ్వరి

కూటమి రైతుల పక్షపాత ప్రభుత్వం రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి

విశాలాంధ్ర -కురుపాం: బుధవారం మండలం లోని నీలకంఠాపురం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తూర్పు ముఠా రైతులు తో వర్క్షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విప్ జగధీశ్వరి మాట్లాడుతూ'రైతన్న సేవలో మీ కోసం' కార్యక్రమం నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో, రైతులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలు, సౌకర్యాలపై ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఖాతాలలో పీఎం కిసాన్ కింద రూ.2,000, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5,000, మొత్తం రూ.7,000 జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచిస్తూ ఐదు పంచసూత్రాలను పాటిస్తూ పర్యావరణానికి మేలు చేసే విధంగా సాగు కొనసాగించాలని అన్నారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. స్థానిక రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు, మండల కన్వీనర్ కె.వి కొండయ్య, స్థానిక సర్పంచ్ అడ్డాకుల మన్మధరావు నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ధ్రువ, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సంధ్య, మండల పశు వైద్యాధికారి శైలజ, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు (గుమ్మలక్ష్మీపురం) అడ్డాకుల నరేష్, బిజెపి మండల కన్వీనర్స్ కద్రక అప్పలస్వామి, ఊయక ఆనందరావు, మాజీ ఎంపీపీ జి రమణమూర్తి, నాయకులు ఆరిక విప్లవ కుమార్, ప్రదీప్, శంకర్, సుకేష్ చంద్ర పండా, మాజీ ఎంపీపీ నీలకంటేశ్వరరావు, శ్రీను, నాగేశ్వరరావు, రామారావు, దుర్గారావు, మంజువాణి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, సచివాలయం రైతు సేవ కేంద్రం, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

ఐ సి ఆర్ టి యర్రా వీర్రాజు ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-గరుగుబిల్లి: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఐ సి ఆర్ టి యర్రా వీర్రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈమేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గరుగుబిల్లిలోని ఆయా వీధులలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అదే విధముగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఐ సి ఆర్ టి యర్రా వీర్రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ యస్ కె ల పరిధిలో వర్క్ షాప్ సమావేశాలు

మండల వ్యవసాయ అధికారి-కె.విశ్వనాధ్

విశాలాంధ్ర-గంగవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు గంగవరం మండలంలోగల రైతుసేవా కేంద్రాల్లో 6 రోజుల పాటు "రైతన్నా మీకోసం వారోత్సవాలు" పూర్తి చేసుకొని, చివరిగా వర్క్ షాప్ లు నిర్వహించడం జరిగినది.ఆయా గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ గ్రామ సభల్లో 5 సూత్రాలైన-1.నీటి భద్రత 2.డిమాండ్ ఆధారిత పంటలు 3.అగ్రిటెక్ 4.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్5.ప్రభుత్వం నుండీ మద్దతు.రాబోయే 3 పంట సీజను ల కొరకు యాక్షన్ ప్లాన్ తయారు చేయుట జరిగిందని వ్యవసాయ అధికారి-విశ్వనాథ్ తెలిపారు.మండలం లోని ఆర్యస్ కె లో పాల్గొని..ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ..రైతులు రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి,సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలన్నారు.అలానే రైతులు యా%శీ%త్రీకరణ వైపు మొగ్గు చూపాలన్నారు.జడ్పీటీసీ బేబీరత్నం మాట్లాడుతూ... వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకొంటూ నాణ్యమైన,అధిక దిగుబడులు సాధించాలని రైతంగాన్ని కోరారు.సొసైటీ చైర్మన్ పాము అర్జున్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు,ప్రజా ప్రతినిధులకు, మండల రైతంగానికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రరైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు మాట్లాడుతూ -భూపతిపాలెం రిజర్వాయరు కాలువను కొనసాగిస్తే ఏజెన్సీ రైతులకు న్యాయం జరుగుతుందని,అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని,అలానే రాజకీయంగా రాష్ట్ర నాయకత్వం ద్రుష్టి కీ కూడా తీసుకెళ్ళటం జరుగుతుందన్నారు.ఎక్స ఎంపీపీ తీగల.ప్రభ మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలపై అవగాహనా కలిగిఉండాలన్నారు.ఎంపీడీఓ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ..ముదురు జీడిమామిడి తోటలు తీసివేసి,వాటి స్థానం లో కొత్త మొక్కలు గ్రేఫ్స్ యస్ ఆర్ జి యస్ ద్వారా నాటి,ఆర్థికంగా రైతులు పరిపుష్టి కాగలరని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-భామిని/సీతంపేట : ఆదర్శ పాఠశాల వేదికగా 5వ తేది శుక్రవారం నిర్వహించనున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం (మెగా పేరెంట్స్ డే) కార్యక్రమానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. ఈ మేరకు ముందస్తుగా 4వ తేదీ గురువారం రానున్న విద్యాశాఖ మంత్రి లోకేష్ నియోజకవర్గ పార్టీ క్యాడర్‌తో సమావేశం నిర్వహించనున్నారు. ప్రత్యేక సభవేదిక సిద్ధం చేసే పనులు జరుగుచున్నాయి. 5వ తేదీ కార్యక్రమానికి మోడల్ స్కూల్ వేదికగా పనులు జరుగుచున్నాయి. సభ వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, పాఠశాల భవనాలకు రంగులు, పరిసరాలు పరిశుభ్రత పనులు, ఏ బి రోడ్ మరమ్మత్తులు చేపడుతున్నారు. ఇప్పటికే జిల్లా అధికార యంత్రాగం భామినికి చేరుకుని పనులు చేపడుతున్నారు. కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ రెడ్డిలు పర్యవేశకిస్తుండగా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశ సభ ఏర్పాట్లను అరకు పార్లమెంట్ , జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్, ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి ఏర్పాట్లను పర్యవేశిస్తున్నారు.

ఏజెన్సీ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధే కూటమి లక్ష్యం

రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలంలోని నీలకంఠ పురం పంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోగా, మొత్తం అంచనా వ్యయం రూ.1 కోటి 19 లక్షలుగా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగధీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ సంకల్పం ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి రంగాల్లో శాశ్వత సౌకర్యాలు అందించడమేనన్నారు. నీలకంతాపురంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ ట్యాంకు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర బ్రాహ్మణ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, స్థానిక సర్పంచ్ ఎ మన్మధరావు, మాజీ ఎంపీపీ నీలకంతేశ్వరరావు నాయకులు ఆరిక విప్లవ కుమార్, రమణమూర్తి, సింహాచలం, ప్రదీప్, శంకర్, సుకేష్, శ్రీను, మంజువాణి, దుర్గారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భానుసారంగా ప్రత్యేకావసరాల గల పిల్లలకు స్థానిక మక్కువ మండలంలో గల ఎంపీపీఎస్ఎస్ఎన్ భవితలో పిల్లలు మరియు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అందులో బాగంగా పిల్లకు ఆటల పోటీలు చిత్రలేఖనం నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి డి.శ్యాంసుందర్ స్థానిక పాఠశాల హెచ్ఎం బి.సంగం, ఇతర పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగాగా పాల్గొన్న ఈఓఈ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రతి రోజు మాట్లాడుతూ భవిత కేంద్రం నకు రప్పించాలని చెప్పి యున్నారు. పిల్లలకుపలు సంక్షేమ పదకలు పిల్లకు వర్తించే బత్యాలు అలాగే సమ్మిళిత విద్య గురించి వివరించారు. ఆటలలో గెలుపొందినవారికి విద్యాశాఖ అధికారి డి శ్యాంసుందర్ హెచ్ఎం మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహిత విద్యాలో ఉపాధ్యాయులు అయిన టి.శైలజ మేడం మరియు జి రవికుమార్ మరియు విద్యాశాఖ అధికారకాఖ సుందర్ మారియు స్టానికా పాటసాల ఎంపీపీ ఎస్ ఎన్ హెచ్ ఎం శ్రీ బోను సంగం మరియు ఉన్నతా పాటశాల ప్రత్యేక ఉపాధ్యాయులు ఆర్ చిన్నయ్య మరియూ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

చింతల బెలగాంలో గజరాజుల బీభత్సం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని చింతల బెలగాం పంచాయతీలో బుధవారం వేకువజామున గజరాజులు బీభత్సం సృష్టించాయి. గ్రామంలోని సుర్ల కురిమి నాయుడు నిల్వ ఉంచిన 30 బస్తాల ధాన్యాన్ని మరియు అక్కడే ఉన్న దుక్కి యంత్రాన్నిపూర్తిగా ధ్వంసం చేశాయి. అంతేకాకుండా అక్కడే ఉన్న సుర్ల శంకర్ అనే మరో రైతు రెండు బస్తాల ధాన్యాన్ని పూర్తిగా నాశనం చేశాయి. తెల్లవారి ఇది గమనించిన వారు గ్రామంలో ఉన్న ఒట్టిగడ్డ ప్రాజెక్ట్ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు తెలియజేసి అతని ద్వారా గ్రామ రెవెన్యూ అధికారి వినాయక కి సమాచారం అందించడం జరిగింది దీనిని గమనించిన అతని ద్వారా మండల తహసిల్దార్ కు సమాచారం అందిస్తామని రైతులతో అన్నారు. కాగా ప్రస్తుతం ఈ గజరాజులో పంచాయతీ పరిధిలోని దత్తివలస చింతల బెలగాం గ్రామాల మధ్యతిష్ట వేసి ఉన్నాయి. అయితే కల్లాలు పంట పొలాలలో ఉన్న ధాన్యం కొప్పులను వరి చేరిన ఏం చేస్తాయని భయాందోళనలో రైతులు రైతులు ఉన్నారు వీటిని వెంటనే ఇక్కడ నుండి పంపించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అన్ని రంగాల్లో మన్యం జిల్లాను ముందుకు నడిపించాలి

- సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా
మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి, పార్వతీపురం సిపిఐ నియోజకవర్గ ఇంఛార్జిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి

విశాలాంధ్ర-బెలగాం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుదు జిల్లాలో పర్యటన సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, పార్వతీపురం సిపిఐ నియోజకవర్గ ఇంఛార్జి ఆర్వీఎస్ కుమార్ జిల్లాలోని పలు సమస్యల పరిష్కారం కొరకు జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించుటకు పలు సూచనలతో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాగా గత ప్రభుత్వం నూతనంగా ఏర్పరిచిన అనంతరం జిల్లా పూర్తిగా వెనుకబడి ఉందని, జిల్లా సమగ్రాభివృద్ధి కొరకు సమస్యలను పరిష్కారం చేసి అన్ని రంగాలలో జిల్లాను ముందుకు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వ్యవసాయ భూములు పుష్కలంగా వున్నా నీటిపారుదల సౌకర్యాలు లేనందున పంటలు పండించుకొనుటకు రైతాంగం అంతా దిక్కుతోచని స్తితిలో వున్నారని కావున జంఝావతి, జంపరకోట, పెదగెడ్డ నేరడి బ్యారేజ్ పనులు, తోటపల్లి ప్రాజెక్టు కాలువల ఆధునీకరణ పనులు, వట్టిగెడ్డ పనులు అలాగే గిరిజన ప్రాంతాలలో వాగులను ఉపయోగించుకొని చెక్ డ్యాంలు నిర్మించి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రధానంగా గత 10 సం.రాల నుండి ఈ ప్రాంతంలో ఏనుగులు సంచరిస్తూ పంట, ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని దీనికి శాశ్వత పరిస్కారం చూపించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పరిచిన వసతి గృహాలలోని పిల్లల కొరకు విద్యా ప్రమాణాలు మెరుగుపరచుటతో పాటు పిల్లల ఆరోగ్యం బాగుండాలంటే ప్రతి హాస్టల్‌లో ఒక ఎఎన్ఎం ఉద్యోగ నియామకం చేపట్టాలని తద్వారా విద్యార్థి మరణాలు సంభవించకుండా ఉంటుందని, వారి భవిష్యత్‌కు బాటలు వేయడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంతాలలో పండించే పంటలకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఈ పాంతంలో జీడి పంట బాగున్నందున జీడి పరిశ్రమలు నెలకొల్పి అటు రైతాంగానికి ఇటు నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లాలో ప్రధానంగా రైతులు పండించే వరి, ప్రత్తి, మొక్కజొన్న, అరటి, చెరకు, ఇతర వాణిజ్య పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించి ప్రభుతమే కొనుగోలు చేయాలన్నారు. అక్టోబరు, నవంబరు నెలలో సంభవించిన మంథా తుఫాను వల్ల అనేక పంటలు దెబ్బతిన్నాయని తద్వారా రైతులు చాలా వరకు నష్టపోయారని వాస్తవ పరిస్థితులను గుర్తించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చాలామంది స్వంత ఇళ్ళు లేక చాలా అవస్తలు పడుతున్నారని కావున అర్హులైన వారందరికి ఇండ్ల స్థలాలను కేటాయించి మంజూరు చేయాలని, పట్టణ ప్రాంతాలలో సుమారు 2.సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3.సెంట్లుగా నిర్ణయించి ప్రకటించాలన్నారు. ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ జిల్లాలో కూడా ఇంకా గిరిజన ప్రాంతాలలో గల గిరిశిఖర గ్రామాలకు మౌళిక సదుపాయలు అనగా రోడ్డు రవాణా, మంచినీరు, విద్య, వైద్యం అందక "డోలి మోతలను" రూపుమాపాలని అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమలను స్థాపించి చదువుకున్న యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అన్ని గిరిజన గ్రామాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ప్రధాన రహదారులు కొన్ని ఉన్నాయని, ఆయా రోడ్లకు ఇరువైపులా ఉన్న జంగిల్‌ను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్&బి శాఖ తక్షణమే స్పందించాలన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల నిర్మాణం జిల్లాలోనే చేపట్టాలని, మెడికల్ విద్యాభివృద్ధికి తోడ్పడాలని అలాగే గిరిజన యూనివర్సిటీ నిర్మాణం పూర్తి చేసి పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలని అది ప్రభుత్వపరంగా వుండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రౌతు దుర్గాప్రసాద్, ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు బి. రవికుమార్, కూరంగి గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర విద్యారంగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తాం : ఏఐఎస్ఎఫ్ వెల్లడి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాకు డిసెంబర్ 5న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా ఎఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) జిల్లా కమిటీ తరఫున జిల్లాలోని అత్యవసర విద్యారంగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నామని ఎఐఎస్ఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి బి.రవికుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల తీవ్రమైన కొరత ఉందని తక్షణ భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ & ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక మెగా డిఎస్సీ ద్వారా తక్షణ తొలగింపులు చేపట్టాలన్నారు. పాడైన భవనాలు & ప్రాథమిక సదుపాయాల లేమి ఉందని జిల్లాలో ఎక్కువ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల భవనాలు నిర్జిత స్థితిలో ఉన్నాయని, శుద్ధ నీటి సౌకర్యం లేకపోవడం, బాలురు/బాలికలకు వేర్వేరు టాయిలెట్లు లేకపోవడం, సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు పనిచేయకపోవడం ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. దీనికి ప్రత్యేక విద్యాభివృద్ధి నిధి కేటాయించి వెంటనే మౌలిక వసతులు పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్లలో నిమ్నస్థాయి భోజనం, తగిన బెడింగ్ లేకపోవడం, భద్రత లేమి, వైద్య సదుపాయాల కొరతకారణంగా విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, డైట్ ఛార్జ్ పెంపు, భద్రతా సిబ్బంది నియామకం, మెడికల్ క్యాంపులు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ & స్కాలర్‌షిప్‌ల పెండింగ్ విడుదల కాలేదని, ఇంకా వేల మంది విద్యార్థులకు గత సంవత్సరాల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతిదారుల భత్యాలు అందలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఈ పర్యటనలోనే పెండింగ్ మొత్తాల విడుదలకు స్పష్టమైన తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రవాణా సదుపాయాల లేమితో ఇంటర్/డిగ్రీ చదువుతున్న గిరిజన విద్యార్థులు కాలేజీలకు చేరలేక పోతున్నారని, విద్యార్థుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు, దూర ప్రాంతాల్లో మొబైల్ టీచింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, ఐటిడిఏ పరిధి పాఠశాలలలో గురువుల తక్షణ నియామకం అత్యవసరమన అన్నారు.

డిజిటల్ ఎడ్యుకేషన్ లోపాలు : అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్, కంప్యూటర్లు పనిచేయడం లేదని, డిజిటల్ క్లాస్‌రూమ్‌లను పునరుద్ధరించి విద్యార్థుల సాధనకు ప్రత్యేక డిజిటల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పోటీ పరీక్షలకు ప్రభుత్వ కోచింగ్ సెంటర్ అవసరమని, మన్యం జిల్లా నుండి వేలాది మంది ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నా, ప్రభుత్వ కోచింగ్ కేంద్రం లేని కారణంగా అవకాశాల నుండి వెనకబడి ఉన్నారన్నారు. గ్రూప్, పోలీస్, డిఎస్సీ, ఎస్ఐ వంటి పోటీ పరీక్షల కోసం ప్రభుత్వం కోచింగ్ సెంటర్ స్థాపించాలని ఎఐఎస్ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎఐఎస్ఎఫ్ హితవు : విద్యారంగం బలోపేతం రాజకీయాలకు అతీతంగా వుండాలని, జిల్లా అభివృద్ధి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు పై విద్యా సంబంధిత సమస్యలపై తక్షణ చర్యలు ప్రకటించాలని ఎఐఎస్ఎఫ్ మన్యం జిల్లా కమిటీ గట్టిగా కోరుతుందన్నారు.

వివాదాస్పదంగా మంత్రి కారు డ్రైవర్ హరి వ్యవహారశైలి

- సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు
- వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డాడంటూ బాధితుడు నాగరాజు ఆవేదన
- పట్టణ పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కారు డ్రైవర్ రౌతు హరి కుమార్ సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డాడంటూ అధికార్ల నాగరాజు అనే వ్యక్తి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, కౌన్సిలర్ గిరిరఘు మరియు వైసీపీ శ్రేణులతో కలిసి పట్టణ సిఐ అప్పలనాయుడుకి ఫిర్యాదు చేసారు. ఆ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాచిపెంట మండలం విశ్వనాధపురం గ్రామానికి చెందిన అధికార్ల నాగరాజు సుదీర్ఘకాలం పాటు తెదేపా సభ్యుడిగా ఉంటూ మంత్రి సంధ్యారాణి వద్ద నమ్మిన బంటుగా ఉండేవాడు. ఇటీవల వైకాపా సిద్ధాంతాలు నచ్చి ఆ పార్టీలో చేరాడు.ఇదిలా ఉండగా ఆయన వైసీపీలో చేరటంతో హరికుమార్, నాగరాజును వేధిస్తున్నట్లు పిర్యాదులో పేర్కొన్నాడు. తిరిగి తెదేపాలో చేరమని ఒత్తిడి చేయడంతో పాటు వివిధ ఫోన్ నంబర్లతో కాల్స్ చేస్తూ వేధించాడని పేర్కొన్నారు. తాను వారి మాటలు, ప్రలోభాలకు లొంగి తెదేపాలో చేరకపోవడంతో తనపై కక్షకట్టి, దుర్మార్గమైన ఆలోచనతో సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననానికి పాలడ్డాడని, అసభ్యకరమైన రీతిలో పోస్టింగ్ పెట్టి, తనని మానసిక వేదనకు గురిచేసాడని నాగరాజు ఆవేదన వ్యక్తం చేసాడు.తన మగతనాన్ని శంకించే రీతిలో హరి కుమార్ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని, ఇది అత్యంత తీవ్రమైన చర్యగా పేర్కొన్నాడు. మంత్రి కారు డ్రైవర్ తనను, తన మగ తనాన్ని శంకిస్తూ తయారు చేసిన మేసేజ్ ను పలు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసాడని, దానితో వేలాది మంది ప్రజలు సదరు అసభ్యకరమైన పోస్టును చదివారని, అందులో కొందరు నేరుగా నాకు (నాగరాజు)ఫోన్ చేసి అడగటంతో తీవ్రమైన మనోవేదనకు గురైనట్లు తెలిపాడు. దీనితో పదిమందిలో తలెత్తుకొని తిరగలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసాడు. తన సామర్థ్యాన్ని కించపరిచడంతో పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని పిర్యాదు చేసాడు.ఈ విషయంపై కేసు నమోదు చేసి మంత్రి డ్రైవర్ హరి కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో విజ్ఞప్తి చేసాడు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు, గొర్లె వెంకటరమణ, నాయకులు పిరిడి రామకృష్ణ, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రావికోన గిరిజన అశ్రమ పాఠశాలలో ఫైన్ రైస్ దారి మళ్లింపు

- హెచ్ఎం సూత్రధారి అంటున్న గ్రామస్తులు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా : సర్పంచ్ రామస్వామి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: చిన్నారులకు సక్రమంగా వండిపెట్టి ఇవ్వాల్సిన భోజన బియ్యం దారి మళ్లించారు. గ్రామస్తుల చొరవతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రావికోన ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గత వారం రోజులుగా చిన్నారులకు వండిపెట్టి ఇవ్వాల్సిన ఫైన్ రైస్ బియ్యం ప్యాకెట్లు రాత్రి వేళలో తరలిస్తున్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో బియ్యం ప్యాకెట్లను మోయిస్తూ గ్రామానికి చెందిన వ్యాపారికి విక్రయించేస్తున్నారు. ఈ విషయాన్ని చూసినా కొందరు గ్రామస్తులు విద్యార్థులకు ప్రశ్నించగా హెచ్ఎం అలాగే కుక్కు (వంట మనిషి) కలిసి బియ్యం బస్తాలను తరలించాలని సూచించారని చెప్పారు. వాస్తవాలను పరిశీలిస్తే ఈ పాఠశాలలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిన్నారులకు సన్నపు రాకపు బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ఫైన్ రైస్ ను సరఫరా చేస్తుంది. జిసిసి ద్వారా పాఠశాలకు అవసరమైన నిత్యవసర సరుకులు వంటకు అవసరమైన దినుసులు తో పాటు బియ్యాన్ని అందిస్తున్నారు. ఈ ఫైన్ రైస్ బియ్యం ప్యాకెట్లు పాతికేజీల చొప్పున ఉండడంతో వీటిని సులువుగా విద్యార్థుల సహకారంతో బయటకు పాఠశాల హెచ్ఎం తో పాటు వంట మనిషి కలిసి అమ్ముకుంటున్నారన్నది బలమైన నిజం. సభ రావి కోన ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈ జరుగుతున్న తతంగాన్ని చూసి గ్రామస్తులే దీన్ని అడ్డుకట్ట వేయాలని పూనుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి గ్రామానికి చెందిన కొందరు పెద్దలు యువకులు కలిసి పాఠశాల బియ్యం తరలింపు బాగోతాన్ని అడ్డుకునేందుకు పథకం వేశారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ రామస్వామి దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ఆయన సూచన మేరకు గ్రామానికి చెందిన కొందరు యువకులు పాఠశాల విద్యార్థులు త్రినాధ సిద్ధార్థులు తమ తమ భుజాలపై 25 కేజీల బియ్యం బస్తాలను మూసుకొని బయటకు విక్రయించేందుకు వెళుతుండగా వారిని అడ్డుకొని వారి వారి వ్యక్తిగత సెల్ఫోన్లో చిత్రీకరించి ఫోటోలు తీశారు. ఎవరు చేయమన్నారని గ్రామస్తులు ప్రశ్నించగా హెచ్ఎం తో పాటు వంట మనిషి పేర్లు బయటపడ్డాయి. సక్రమంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం ఇవ్వకుండా తప్పుడు మార్గంలో ఈ విధంగా ఉపాధ్యాయులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. తమ పంచాయతీ పరిధిలో గల పాఠశాలలో ఈ విధంగా జరగడం బాధాకరమని ఈ విషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని గ్రామ సర్పంచ్ రామస్వామి అన్నారు. రావికోన పాఠశాలలో బియ్యం బస్తాల దారి మళ్లింపు వ్యవహారంలో ఆ శాఖ ఉన్నతాధికారులు ఎంత చిత్తశుద్ధిగా దర్యాప్తు చేసి సూత్రధారుల పై ఎటువంటి చర్యలు తీసుకుంటారో లేక నెలవారి మామూల మత్తులో విషయాన్ని మూసేస్తారో వేచి చూడాలి.

మంత్రి అనధికార పీఏ, మహిళా ఫిర్యాదులపై దర్యాప్తు

జిల్లా ఎస్.పి.ఎస్.వి. మాధవరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఉద్యోగం ఇప్పిస్తానని సాలూరు పట్టణానికి చెందిన మహిళను, మంత్రి అనధికార పిఏ, ఆర్థికంగా దోచుకొని, లైంగిక వేదింపులకు గురిచేశారని మహిళా ఇచ్చిన పిర్యాదు మేరకు,అదేవిధంగా మంత్రిగారి కుమారిడి మీద, పిఏ మీద అసత్య ప్రచారాలు చేస్తూ ఒక మీడియా పరంగా ఆ మహిళ కుట్రపూరిత ధోరణితో వేదింపులకు గురిచేసినట్టు ఆధారాలున్నాయి (వాట్సప్ స్క్రీన్ చాట్లు) అని అసత్య ఆరోపణలు చేస్తూ, సామజిక మాధ్యమాలలో తప్పుగా ప్రచారం చేసారని, ఆమె చేసిన అభియోలన్ని అసత్యమని, మంత్రి గారి కుటుంభ మరియు పిఏ ప్రతిష్టను భంగంకల్గించే విధంగా ఆమె అసత్య ఆరోపణలు చేస్తున్నారని పిర్యాదు చేయగా, ఇరువర్గాల వారు ఇచ్చిన పిర్యాదుల మేరకు సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్.పి.ఎస్. వి. మాధవ రెడ్డి తెలిపారు.రెండుకేసులకు సంభందించిన ఆధారాలను దర్యాప్తు కోణంలో భాగంగా ఫోరోన్సిక్ నిపుణుల అభిప్రాయం కొరకు పంపడము జరిగిందని మరియు సరైన సాక్షాధారాలతో సమగ్రమైన దర్యాప్తు చేస్తున్నామని,సాంకేతికంగా అన్నికోణాలలో లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, చట్టప్రకారం విచారణ జరిపి, సమగ్రమైన ఆధారాలతో దోషులను గుర్తించి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ దర్యాప్తులో ఎటువంటి రాజకీయ ప్రలోభాలు లేవు, అటువంటి వాటికి ఆస్కారం ఇవ్వబోమని, పోలీస్ వారు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారనేది అవాస్తమని, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నామని, జిల్లా ఎస్పీ అన్నారు.

నీలకంతాపురంలో రక్షిత మంచినీటి ట్యాంకు శంకుస్థాపన

విశాలాంధ్ర- గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం నీలకంతాపురం గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోగా, మొత్తం అంచనా వ్యయం రూ.1 కోటి 19 లక్షలుగా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంకల్పం ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి రంగాల్లో శాశ్వత సౌకర్యాలు అందించడమేనన్నారు. నీలకంతాపురంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ ట్యాంకు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర బ్రాహ్మణ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, స్థానిక సర్పంచ్ ఎ మన్మధరావు, మాజీ ఎంపీపీ నీలకంతేశ్వరరావు నాయకులు ఆరిక విప్లవ కుమార్, రమణమూర్తి, సింహాచలం, ప్రదీప్, శంకర్, సుకేష్, శ్రీను, మంజువాణి, దుర్గారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-బామిని/సీతంపేట : ఈనెల 5వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం భామిని మండలం కేంద్రంలో గల స్థానిక మోడల్ పాఠశాలలో సభ వేదిక రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్ల హెలిపేడ్, సమావేశ ప్రాంగణం తదితర ఏర్పాట్లు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎస్పీ మాధవ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు డా.ఆర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాద్‌తో కలసి పరిశీలించారు. అనంతరం అధికారులతో స్థానిక ఎమ్‌పిడివో కార్యాలయంలో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు.

ఎన్ఎస్ఎస్ శిబిరాలు ప్రారంభం

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు బుధవారం ప్రారంభం అయ్యాయి పాలకొండ నగర పంచాయతీ పరిధిలో వడమ ఇందిరానగర్ కాలనీ లో ఎం ఎస్ ఎస్ శిబిరాలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్యాంబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారం రోజులు పాటు జరగనున్న ఈ శిబిరాలలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారని అన్నారు ప్రధానంగా ఈ ప్రాంతాల్లో పారిశుద్య పనులు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రిన్సిపాల్ తో పాటు ఆద్య పకలు బి జయమణి బి రాజు వడమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వియోగం చేసుకోవాలని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. పార్వతిపురంలో గల గాయత్రి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ 5వ ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ జాబ్ మాలకే ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. పక్కనున్న తమిళనాడు, కర్ణాటక ఇతర రాష్ట్రాల కన్నా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధిక పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ప్రతినిధులు గాయత్రి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిష్టిగా, సమర్ధవంతంగా విధులు నిర్వహిద్దాం

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం: ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం/భామిని : ముఖ్యమంత్రి పర్యటనదృష్ట్యా అంతా సమిష్టిగా సమర్థవంతంగా విధులు నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భామినిలో ఏపి మోడల్ స్కూల్ వేదికగా జరిగే మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిర్వర్తించవలసిన విధుల గురించి జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించి,తగు సూచనలు చేసారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద దిగినప్పుడు, కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్తు విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయ వంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా నేడు గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నేతలతో నిర్వహించే సమావేశ స్థలన్ని కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.